జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 8 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

## భారత్ ఎప్పుడూ రాజీపడబోదు



- భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ
- వెనక్కు తగ్గేదే లే.. ట్రంప్‌కు మోదీ స్ట్రాంగ్ కౌంటర్..
- రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని
- 'మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు
- మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం
- అదే మా ప్రధాన లక్ష్యం
- రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు.




ఎన్నికల సంఘంపై ఆరోపణలు..

## రాహుల్ గాంధీకి పరిపక్వత లేదు

- రాహుల్‌కు ప్రజలు ప్రతిపక్ష హోదా కల్పిస్తే న్యాయం చేయలేకపోతున్నారు
- రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలపై దృష్టి సారిస్తాం
- పొగాకు నుంచి ఆక్వా వరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంది"
- భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

# అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం

- "నైపుణ్యం, సృజనాత్మకత కలయిక చేనేతలు
- తెలుగుదేశం పార్టీకి నేతన్నలకు అవినాభావ సంబంధం ఉంది
- చేనేత కార్మికుల భవితకు భరోసా..
- సీఎం చంద్రబాబు కీలక ప్రకటన
- ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నా.. తనకు మొట్టమొదటగా గుర్తొచ్చేది చేనేత కార్మికులే
- ఈ నెల నుంచే చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తామని భరోసా
- చేనేత కార్మికులు నేచే బట్టలపై జీఎస్టీ ఐదుశాతం ప్రభుత్వమే భరిస్తుంది




**అమరావతి**

భారతీయ శక్తికి, సంస్కృతికి, సాంప్రదాయాలకు దశాబ్దాల క్రితమే ఖ్యాతిని తీసుకువచ్చింది మన చేనేత పరిశ్రమ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అభివర్ణించారు. పొందూరు ఖద్దర్ వస్త్రాలను గాంధీజీ సైతం మెచ్చుకున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీకి, చేనేత వర్గానికి అవినాభావ సంబంధం ఉందని ఉద్ఘాటించారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది ఆధారపడి జీవించే సంస్థ చేనేత అని వ్యాఖ్యానించారు. తాము అధికారంలో ఉన్నా, లేకపోయినా చేనేత కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేశామని నొక్కిచెప్పారు. రూ.110 కోట్ల చేనేత రుణాలు మాఫీ చేశానని ప్రకటించారు సీఎం చంద్రబాబు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని తెలిపారు. "నైపుణ్యం, సృజనాత్మకత కలయిక చేనేతలు. తెలుగుదేశం పార్టీకి - మిగతా3లో

## మా వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయ్



- ఓట్ చోరీపై రాహుల్ గాంధీ
- ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్లు చూపించారు
- కొన్ని ఓటర్ ఐడీ కార్డ్‌లలో ఇంటి నెంబర్ జీరో ఉంది
- నాలుగు పోలింగ్ బూత్‌లలో ఒకరి పేరు ఎలా వస్తుంది
- ఎన్నికల ఎలక్షన్ డేటాను ఈసీ మాకు ఎందుకు ఇవ్వడం లేదు
- మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో అక్రమాలు
- ఎగ్జిట్‌పోల్స్‌కు, ఎన్నికల ఫలితాలకు చాలా తేడా ఉంది
- బీజేపీ కోసం ఈసీ ఓట్లను దొంగిలించింది
- మహారాష్ట్ర ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడింది

### నేతన్నలను చంద్రబాబు సర్కార్

# ఏ రకంగా ఆదుకున్నట్లు?

- "నేతన్నల జీవితాలు బాగుపడాలన్న ఉద్దేశంతో మా ప్రభుత్వ హయాంలో వారికి ప్రతి అడుగులోనూ అండగా నిలిచాం
- మేనిఫెస్టోలో చెప్పినట్టుగా 'వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం' ద్వారా ప్రతి ఏటా రూ.24,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ చేశాం.
- "నేతన్నలకు ఉచిత విద్యుత్, పవర్ లూమ్స్ కు రాయితీపై విద్యుత్ అందించాం
- చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించి నేతన్నల ఆదాయం పెంచేందుకు ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**తాడేపల్లి**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సంత్ కబీర్ అవార్డు అందుకుంటున్న లక్క శ్రీనివాసులు (తిరుపతి), నేషనల్ హ్యాండ్‌లూమ్ అవార్డులు అందుకుంటున్న కర్నాటి మురళి (చీరాల), జుజరె నాగరాజు (పొందూరు)లకు ఆయన అభినందనలు తెలిపారు. "నేతన్నల జీవితాలు బాగుపడాలన్న ఉద్దేశంతో మా ప్రభుత్వ హయాంలో వారికి ప్రతి అడుగులోనూ అండగా నిలిచాం. మేనిఫెస్టోలో చెప్పినట్టుగా 'వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం' ద్వారా ప్రతి ఏటా రూ.24,000 నేరుగా వారి - మిగతా3లో




## ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఈసీ నోటిఫికేషన్ జారీ

- రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్
- నామినేషన్ల ఉపసంహరణకు ఆగస్టు 25 చివరి తేదీ
- జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఎన్నిక తప్పనిసరి
- ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు

## సంపాదనతో కాదు.. సాయంతోనే తృప్తి



- పీ4లో కో-స్పాన్సర్ విధానం: చంద్రబాబు
- బెజవాడలో పారిశ్రామికవేత్తలతో సమావేశం
- డబ్బు సాయం చేసేవారు చేస్తారు..
- చదువు చెప్పడానికి ముందుకు రావడమూ మేలే
- చిన్న సాయమే అయినా పేదలకు పెద్ద ఆలంబన
- మాటలు కాదు.. చేతల్లో చూపిస్తున్నా
- నేనూ 250 కుటుంబాలను దత్తత తీసుకున్నా
- నాడు పెట్టుబడులడిగా
- నేడు పేదలకు చేయూత కోరుతున్నా: సీఎం
- కుటుంబాల దత్తతకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలు



## యూరియా ఎక్కడ?

- తగ్గిన సరఫరా.. పెరిగిన వినియోగం
- పక్క రాష్ట్రాలకూ తరలిపోతున్నట్లు అంచనా
- ఎరువుల రేటు పెంచేసిన డీలర్లు.. ఆందోళనలో రైతులు

### ఏసీబీ చరిత్రలోనే

# అవినీతి రికార్డు

**ఆఫీసులోనే 25 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిన గిరిజన శాఖ ఈఎన్‌సీ శ్రీనివాస్**

- ఇంత భారీ సొమ్ముతో దొరకడం తొలిసారి
- బిల్లుల మంజూరుకు ఏకంగా 5 కోట్ల డిమాండ్.. ఇవ్వనందుకు కాంట్రాక్టరుకు 35 కోట్లు పెండింగ్
- గతంలోనూ రెండుసార్లు చిక్కిన వైనం
- రిటైర్మెంట్‌కు 3 వారాల ముందు మళ్లీ జైలుకు



**అమరావతి/విజయవాడ**

ఇప్పటి వరకూ రూ.4 లక్షలు, రూ.6 లక్షలు లంచాలు డిమాండ్ చేసి స్వల్ప మొత్తంలో నగదు తీసుకుంటున్న వారిని ఏసీబీ పట్టుకుంది. తాజాగా ఏకంగా 5 కోట్ల రూపాయల లంచాన్ని డిమాండ్ చేసి రూ.25 లక్షలు టోకెన్ నగదు తీసుకుంటున్న అధికారిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్‌సీ శ్రీనివాస్ తన చాంబర్‌లో ఓ కాంట్రాక్టరు నుంచి ఈ మేరకు డబ్బులు తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు. ఏసీబీ చరిత్రలో ఇదే అతిపెద్ద ట్రాప్. విశాఖకు చెందిన సబ్బవరపు శ్రీనివాస్ విజయవాడలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఈఎన్‌సీగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గిరిజన ప్రాంతాల్లో నిర్మించే ఏకలవ్య పాఠశాలల భవనాల కాంట్రాక్టును విశాఖపట్నానికి చెందిన శ్రీసత్యసాయి కన్‌స్ట్రక్షన్స్ అధినేత సీహెచ్ కృష్ణంరాజు - మిగతా2లో

# అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం

-మొదటిపేజీ తరువాయి

నేతన్నలకు అవినాభావ సంబంధం ఉంది. నేతన్నలకు ఉపాధి కల్పించిన నేత ఎన్టీఆర్. వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ. 55,500 మంది చేనేత కార్మికులకు రూ.2లక్షలు చొప్పున రూ.27కోట్లు రుణాలు ఇచ్చాం. 90,765 కుటుంబాలకు 100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం.

**50 ఏళ్లకే పెన్షన్..**

చేనేత కార్మికులకు తొలిసారిగా 50 ఏళ్లకే పెన్షన్ ఇచ్చిది తెలుగుదేశం పార్టీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. చిన్న వయస్సులోనే చేనేత కార్మికులు అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి ఉందని.. అందుకే 50 ఏళ్లకే పెన్షన్ తీసుకువచ్చామని ప్రకటించారు. 50 శాతం పెట్టుబడితో మరమగ్గాలకు రూ.80 కోట్లు ఖర్చు పెట్టామని స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో ఆప్కో ద్వారా కొనుగోళ్లు కూడా ఆపేశారని.. సబ్సిడీలు ఎత్తేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో చేనేత పరిశ్రమ పూర్తిగా అంతరించిపోయిందని వాపోయారు. తమ ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నా.. తనకు మొట్టమొదటిగా గుర్తొచ్చేది చేనేత కార్మికులేనని చెప్పుకొచ్చారు. ఈ నెల నుంచే చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా కరెంట్ ఇస్తామని భరోసా కల్పించారు. చేనేత కార్మికులు నేచే బట్టలపై జీఎస్టీ ఐదుశాతం ప్రభుత్వమే భరిస్తోందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

చేనేతలకు ఎంత ఇచ్చినా తక్కువేనని తెలిపారు. 5,386 మందికి రూ.5 కోట్లు నిధులు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. 92,724 మందికి పెన్షన్లు ఇస్తున్నాం.. రూ.546 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. నేతన్న భరోసా కింద అదనంగా రూ.25 వేలు ఇప్పించే బాధ్యత తమదని ఉద్ఘాటించారు. పారిశ్రామికవేత్త సుచిత్ర ఎల్లాను అడ్వైజర్‌గా నియమించామని ప్రకటించారు. ఏదో చేయాలన్న తపన ఉన్నందునే సుచిత్ర ఎల్లాను నియమించామని స్పష్టం చేశారు. చేనేత కార్మికుడి నుంచి వినియోగదారుడి వరకు పద్ధతి ప్రకారం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.



**ప్రత్యేక గుర్తింపు తెస్తాం..**

'ఎన్ని ఆర్థిక ఇబ్బందులు చేనేతలకు ఎప్పుడూ అండగా ఉంటాం. జీఎస్టీని ఐదుశాతం తగించటం వల్ల 15 కోట్లు ఖర్చు అవుతుంది. ప్రముఖ డిజైనర్లను సంప్రదించి వారితో చేనేతలకు మరింత అధునాతన పద్ధతిలో వస్త్రాలను తయారు చేయిస్తాం. ట్రైస్బులిటీ విధానంతో ప్రపంచం అంతా చేనేతకు ప్రత్యేక గుర్తింపు తెస్తాం. ఏపీలో వివిధ ప్రాంతంలో క్లస్టర్‌లను ఏర్పాటు చేస్తాం. వెంకటగిరి, మంగళగిరి, శ్రీకాళహస్తి, ఉప్పాడల్లో 1374 మందికి పని దొరుకుతుంది. అమరావతిలో హ్యాండ్ లామ్ మ్యూజియం ఏర్పాటు చేస్తాం. ఆదరణ 3తో మరిన్ని కొత్త పథకాలు అందుబాటులోకి తెస్తాం. ప్రొద్దుటూరులో చేనేత కుటుంబానికి చెందిన నందం సుబ్బయ్యను చంపింది వైసీపీ కిరాతకులే. మంగళగిరిలో ఇప్పటి వరకు టీడీపీ గెలిచింది. ఒక్కసారి మాత్రమే. లోకేష్‌కు వద్దని వారించినా, ఓడిన చోటనే గెలవాలని నిర్ణయించుకుని వచ్చి ఘన విజయం సాధించారు. మొదటి సారి ఐదువేల ఓట్ల తేడాతో మంగళగిరిలో ఓడిపోయిన లోకేష్.. రెండోసారి 90వేలతో గెలవడం ఆనందంగా ఉంది. 3 వేల కుటుంబాలకు దుస్తులు పెట్టీ పట్టాలు అందించిన ఘనత లోకేష్‌ది. మంగళగిరిని రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దాలని నిర్ణయించిన నాయకుడు లోకేష్. స్వర్ణకారుల కార్పొరేషన్ పెట్టి ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేశారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**చేనేత క్లస్టర్ల ప్రొడక్ట్స్‌ను పరిశీలించిన సీఎం చంద్రబాబు..**

కాగా, మంగళగిరిలో గురువారం 11వ జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు. చేనేత ఉత్పత్తుల స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. ఏపీలో పలు చేనేత క్లస్టర్ల ప్రొడక్ట్స్‌ను సీఎం పరిశీలించారు. క్లస్టర్లలో ఎంతమంది డిజైనర్లను నియమించారని అడిగారు. పది క్లస్టర్లలో పది మంది డిజైనర్లను నియమించామని అధికారులు తెలిపారు. చేనేత ఉత్పత్తులకు ఏ మేర డిమాండ్ ఉందని డిజైనర్లను సీఎం చంద్రబాబు అడిగారు. చేనేత ఉత్పత్తులపై సెలబ్రిటీలు మక్కువ చూపుతున్నారని డిజైనర్లు తెలిపారు. సెలబ్రిటీలకే కాక సామాన్యులకూ చేనేత ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు సూచించారు. చేనేత ఉత్పత్తులన్నింటినీ ఇంటిగ్రేట్ చేసి తనకు ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# బరితెగిస్తున్న మద్యం మాఫియా



**కాకినాడ :** అబ్కారీ శాఖ, మద్యం దుకాణదారుల మధ్య అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వార్ జరుగుతోంది. ఇది చివరకు జిల్లా అబ్కారీశాఖ కార్యాలయం ముందు నిరసనకు దిగేలా చేసింది. బాబోయ్ వీళ్ల లంచాలు దోపిడీని మేము తట్టుకోలేకపోతున్నాం. నెలకు లక్ష రూపాయలు తెచ్చి ఇవ్వాలంటే ఎక్కడ తేవాలంటూ బహిరంగ విమర్శలకు మద్యం షాపు యజమానులు దిగారు. ఏకంగా దుకాణాలు బంద్ చేసి ఆపై షాపుల తాళాలు పట్టుకొచ్చి ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో అప్పగించి నిరసనకు దిగడం పెద్ద హైడ్రామాను తలపించింది.ఇదిలా ఉంటే మద్యం షాపుల పరిధిలో అనధికార బెల్ట్‌షాపులను విచ్చలవిడిగా నడుపుతున్నరని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్ముతుంటే చూస్తూ కూర్చోవాలా అన్నది ఎక్సైజ్‌శాఖ అధికారుల వాదన. మొత్తం మీద అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో మాత్రం వీరి మధ్య యుద్ధం మామూలుగా జరగడం లేదని స్థానికులు చెవులు కొరుక్కుంటున్నారు.మద్యం దుకాణదారులమైన తమ నుంచి ఇష్టానుసారంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారంటూ మద్యం దుకాణదారులు తమ షాపులకు తాళాలు వేసి జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్ద? ధర్నాకు దిగారు. లక్షల రూపాయలు వెచ్చించి మద్యం షాపులు దక్కించుకున్న తమను ఎక్సైజ్ శాఖ అధికారులు తరచూ వేధింపులకు గురి చేస్తున్నారంటూ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని వైన్ షాపు నిర్వహకులు సోమవారం ఆందోళన చేపట్టారు. షాపులకు తాళాలు వేసి అమలాపురంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్దకు చేరుకుని తాళాలు ఎక్సైజ్ ఆఫీసులో ఇచ్చేసిన మద్యం షాపుల నిర్వాహకులు తమ నిరసన వ్యక్తం చేశారు.ఎక్సైజ్ అధికారుల వేధింపులు భరించలేకపోతున్నామని ప్రతి నెల షాపునకు రూ. లక్ష ఇవ్వాలని ఎక్సైజ్ అధికారుల డిమాండు చేస్తున్నారంటూ ఆరోపించారుప్రతినెల ఎక్సైజ్ అధికారులకు మామూళ్లు ఇవ్వకపోతే ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ మద్యం వ్యాపారాలు వాపోయారు. తరచూ తమపై ఎక్సైజ్ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని కార్యాలయం అందోళన చేపట్టారు. షాపుల వద్ద మద్యాన్ని కొనుగోలు చేసే వారిని సైతం అరెస్టులు చేసి షాపులపై కేసులు కడుతున్నారని, ఇలాగైతే షాపులు మేము నడపలేమని ఎక్సైజ్ సిఐ కు తాళాలు అప్పగించి షాప్ యజమానులు తమ నిరసన తెలిపారుమద్యం దుకాణాల పరిధిలో విచ్చలవిడిగా అనధికార బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారని, ఎమ్మార్పీ రేటు కంటే అధికంగా లిక్కర్ విక్రయాలు జరుగుతున్నాయని, మా దాడుల్లో దొరికిన పలువురిపై కేసులు నమోదు చేశామని చెబుతున్నారు. అయితే ఈ దాడుల నేపథ్యంలోనే మద్యం దుకాణదారులు తమపై కక్షకట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నరని మండిపడు తున్నారు. మద్యం దుకాణదారుల నుంచి తాము లక్షల రూపాయలు వసూళ్ల చేస్తున్నారని కొందరు మద్యం దుకాణదారులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని చెప్పుకొస్తున్నారు.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మద్యం షాపు నిర్వహకులమైన తమ నుంచి భారీ ఎత్తులో మామూళ్లు వసూళ్లకు అధికారులు పాల్పడుతున్న?రని మద్యం షాపుల నిర్వాహకులు మండిపడుతున్నారు. మేమంతా సిండికేట్‌గా ఏర్పడి లక్షల రూపాయలు పోగేసి అధికారులుకు ఇవ్వాలట.. ఎమ్మార్పీ రేటు కంటే అధికంగా అమ్ముకున్నా మాట్లాడరట అని చెప్పు కొస్తున్నారని మద్యం షాపు నిర్వాహకులు చెబుతున్నారు. దీనిపై ఎక్సైజ్ సూపరింటెండెంట్ వివరణ కోరగా ఇది నిరాధారమైన ఆరోపణలని కొట్టి పడేశారు.. మద్యం దుకాణాల పరిధిలో విచ్చలవిడిగా బెల్టషాపులను నిర్వహిస్తున్నారన్న సమాచారంతో మాత్రమే తాము దాడులు చేశామని ఆయన చెప్పారు.

# పెరుగుతున్న దూరం...

**గుంటూరు :** ఏపీలో అధికారం పోయిన తర్వాత బీజేపీకి దగ్గరయ్యేందుకు తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు మాజీ సీఎం జగన్. బెంగుళూరు వేదికగా అక్కడి నేతల ద్వారా తనవంతు ప్రయత్నాలు చేశారు. ఈ విషయంలో బీజేపీ నుంచి ఎలాంటి సంకేతాలు రాలేదు. దీంతో జగన్ జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. దాని ద్వారా బల ప్రదర్శన చేశారు. జగన్‌కు మద్దతుగా ఉండే ఏపీలో కొందరు బీజేపీ నేతలు హైకమాండ్‌కి దృష్టికి పంపించినట్టు సమాచారం. ఎన్నికల్లో ఓడినా, మాజీ సీఎంకు ప్రజల్లో ఆదరణ ఉందన్నది అందులోని సారాంశం. ఈ విషయం లో కమలనాథుల నుంచి ఎలాంటి సంకేతాలు వచ్చేయో తెలీదు. మంత్రి సత్యకుమార్ ఎదురుదాడి చూసి షాకయ్యారు వైసీపీ నేతలు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలకు కౌంటరిస్తున్నారు టీడీపీ-జనసేన నేతలు. కానీ బీజేపీ నుంచి ఎలాంటి కౌంటర్లు పడలేదు. హైకమాండ్ సంకేతాలు ఏమో తెలీదుగానీ మంత్రి సత్యకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్య కుంభకోణం సూత్రధారి జగన్ అరెస్టు కానున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు కూటమి ఏడాది



పాలనపై చర్చకు సిద్ధమేనంటూ ఎటాకింగ్ మొదలుపెట్టారు. ఉన్నట్లుండి మంత్రి సత్యకుమార్ కామెంట్స్‌పై వైసీపీలో అప్పుడే చర్చ మొదలైంది. మంత్రి మాటల వెనుక బీజేపీ హైకమాండ్ ఉండవచ్చని అంటున్నారు. అందువల్లే నేరుగా లిక్కర్ స్కామ్‌లో జగన్ అరెస్టు కావడం ఖాయమని ఓపెన్‌గా చెప్పారని అంటున్నారు. మంత్రి సత్యకుమార్ గురించి చెప్పనక్కర్లేదు. హోంమంత్రి అమిత్ షాకు సత్యకుమార్ నమ్మినబంటుగా చెబుతారు ఆ పార్టీ నేతలు. సమయం, సందర్భం వచ్చినప్పుడు ఆఫ్ ద రికార్డులో చెబుతుంటారు. అందువల్లే మొన్నటి ఎన్నికల్లో ఆయన ధర్మవరం నుంచి గెలవడం, ఆ తర్వాత చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి కావడం చకచకా జరిగిపోయిందని అంటున్నారు. దీనికితోడు లిక్కర్ కేసు వ్యవహారం వైసీపీని కకావికలం చేసింది. దాని మూలాలు ఏకంగా అధినేత మెడకు చుట్టుకున్నాయి. జరిగిన.. జరుగుతున్న పరిణామాలను గమనించిన బీజేపీ పెద్దలు మంత్రి సత్యకుమార్ ద్వారా ఎదురుదాడికి దిగేలా చేశాయని అనుకుంటున్నారు వైసీపీ నేతలు. ఈ లెక్కన వైసీపీకి కమలం నుంచి కష్టాలు తప్పవని అంటున్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఏం జరుగుతుందో చూడాలి.

## నేతన్నలను చంద్రబాబు సర్కార్ ఏ రకంగా ఆదుకున్నట్లు?

-మొదటిపేజీ తరువాయి



బ్యాంక్ ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ చేశాం. వైఎస్సార్ నేతన్న నేస్తం కింద రూ.969.77 కోట్లు, నేతన్నల పింఛన్ కోసం రూ.1,396.45 కోట్లు, ఆప్కోకు పాత బకాయిలు రూ.468.84 కోట్లు చెల్లించాం. అంతేకాదు వివిధ పథకాల ద్వారా నేతన్నలకు రూ.3,706.16 కోట్లు సాయం చేశాం. ఇది ఒక రికార్డు" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. "నేతన్నలకు ఉచిత విద్యుత్, పవర్ లూమ్స్‌కు రాయితీపై విద్యుత్ అందించాం. చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించి నేతన్నల ఆదాయం పెంచేందుకు ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. ఇలా ప్రతి అడుగులోనూ చేనేతలకు అండగా నిలిచాం. ఈ ప్రభుత్వం చేనేతలకు నడుస్తున్న పథకాలను ఆపేసి ఇచ్చిన హామీలను పూర్తిగా గాలికి వదిలేసింది. జీఎస్‌టీ రీయింబర్స్ చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు అమలు చేయలేదు. దీన్ని అమలు చేయాలంటే దాదాపు రూ.250 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని నేతన్నలు చెబుతున్నారు. రెండు బడ్జెట్‌లలో పెట్టింది సున్నా.

**ఈ రోజు జాతీయ చేనేత దినోత్సవం జరుపుకున్న నేతన్నలందరికీ శుభాకాంక్షలు.**

ఈ రోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా సంత్ కబీర్ అవార్డు అందుకుంటున్న లక్క శ్రీనివాసులు (తిరుపతి), నేషనల్ హ్యాండ్‌లూమ్ అవార్డులు అందుకుంటున్న కర్నాటి మురళి (చీరాల), జుజరె నాగరాజు

..పవర్‌లూమ్‌లకు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్‌లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అన్నారు. 14 నెలలు గడిచినా అమలు చేయలేదు. కరెంటు సబ్సిడీ ఇవ్వలేదు, కానీ కరెంటు ఛార్జీలు అమాంతంగా పెంచారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు రూ.19వేల కోట్ల మేర కరెంటు షాక్ ఇచ్చారు. మరి ఈ ప్రభుత్వం చేనేతలను ఏ రకంగా ఆదుకున్నట్లు?. పత్రికల్లో ప్రకటనలు తప్ప ఏమీ కనిపించడం లేదు. అన్ని వర్గాల మాదిరిగానే చంద్రబాబు చేనేతలను వంచించారు, మోసం చేశారు" అంటూ వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా నిలదీశారు.

## ఎన్నికల సంఘంపై ఆరోపణలు.. రాహుల్ గాంధీకి పరిపక్వత లేదు

**ఒంగోలు:** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు పూర్తి నిరాధారమని భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. రాహుల్ ఆరోపణలు పరిపక్వత లేని విధంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఒంగోలులో మీడియాతో మాధవ్ మాట్లాడారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కర్ణాటక ఎన్నికల సంఘం స్పందించి ఆధారాలు సమర్పించాలని కోరింది. లేదంటే ఆ వ్యాఖ్యలను ఉపసంహకరించుకోవాలని కోరినా ఆయన స్పందించలేదు. ఇదే ఆయనలో పరిపక్వత లేదని చెప్పేందుకు ఉదాహరణ. రాహుల్‌కు ప్రజలు ప్రతిపక్ష హోదా కల్పిస్తే న్యాయం చేయలేకపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలపై దృష్టి సారిస్తాం. పొగాకు నుంచి ఆక్వా వరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంది" అని పీవీఎన్ మాధవ్ అన్నారు.

## హైదారాబాద్‌లోనే ఇంకా ఏపీ ఆఫీసులు

-మొదటిపేజీ తరువాయి

ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆ వచ్చే ఏడాది ద్వితీయార్థంలో జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే జనాభా లెక్కల సేకరణ కార్యాలయం తెలంగాణ నుంచే పని చేస్తుంది. ఏపీ జనగణన ఆపరేషన్ డైరెక్టర్గా ఐఏఎస్ అధికారి నివాస్ ను నియమిస్తూ జూలై 16న కేంద్ర హోం శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. అందులోనూ హైదరాబాద్ కేంద్రంగా పనిచేయాలని నిర్దేశించిందిరాష్ట్ర విభజ జరిగినా.. ఏపీ మాత్రం దేశంలో పెద్ద రాష్ట్రంగానే ఉంది. విభజన హామీల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏపీకి తరలించాల్సి ఉంది. 11 ఏళ్లు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు మాత్రం ఏపీ వైపు చూడడం లేదు. దానికి కారణం లేకపోలేదు. ఏపీకి రాజధాని లేకపోవడమే ప్రధాన కారణం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల జనాభా గణన కార్యాలయాలకు సొంత వెబ్ సైట్లు ఉన్నాయి. అందులో ఆయా రాష్ట్రాలు, జిల్లాల వారిగా జనాభా లెక్కల వివరాలు, గెజిట్ నోటిఫికేషన్లు ఉంటాయి. మన పక్కనే ఉన్న తమిళనాడు, ఒడిస్సా, కర్ణాటక కార్యాలయాలకు సైతం వెబ్సైట్లు ఉన్నాయి. తెలంగాణలో కొనసాగుతున్న ఏపీకి సంబంధించిన కార్యాలయానికి మాత్రం సొంత వెబ్సైట్ లేదు. ఇది ముమ్మాటికి ఇబ్బందికరమే.ప్రస్తుతం దేశ పౌరుడికి గుర్తింపు ఆధార్ విశిష్ట ప్రాధికార పత్రంగా దానికి గుర్తింపు ఉంది. అయితే ఆధార్ వ్యవహారాలను పర్యవేక్షించే యుఐడిఏఐ ప్రాంతీయ కార్యాలయం కూడా ఏపీలో లేదు. ఏపీకి సంబంధించిన ప్రాంతీయ కార్యాలయం హైదరాబాదులో కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా యుఐడిఏఐ కి ఎనిమిది ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. ప్రజల సౌలభ్యం కోసం ఆర్వోల పరిధిలో రాష్ట్ర కార్యాలయాలు ఏర్పాటు చేశారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో ఏర్పాటైన ఈ కార్యాలయం.. ఏపీలో మాత్రం లేదు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా హైదరాబాదులోని అధికారులనే సంప్రదించాలి. ఫోన్ చేసి అడిగితే అధికారులు అందుబాటులో లేరనే సమాధానం వస్తుంటుంది. దీంతో ప్రజలు చాలా అసౌకర్యానికి గురవుతున్నారు.

## 14 శాతం విజయం

**విజయవాడ :** సంపద సృష్టించి వాటితో పథకాలు, అభివృద్ధి పనులు చేస్తామని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. తొలి ఏడాదిలో ఈ విషయంలో 14 శాతం విజయాన్ని సాధించారు. జీఎస్టీని వసూళ్లలో 14 శాతం వృద్ధి కనిపించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు సంవత్సరాల పాటు ఓ రకమైన నీరసం కనిపించింది. ప్రజలకు ఉపాధి ఉండేది కాదు. ఇసుక కొరతతో నిర్మాణాలు ఉండేవి కావు. ప్రభుత్వ పనులు లేకపోవడం, ఆర్థిక వ్యవహారాలు సాగకపోవడంతో వ్యవస్థ అంతా నీరసంగా ఉండేది. ఎవరిలోనూ ఉత్సాహం ఉండేది కాదు. చిరు వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపారుల వరకూ అంతా ఉస్సూరుమంటూ ఉండేవారు. అక్రమ మద్యం వ్యాపారులు, ఇసుక స్మగ్లింగ్ చేసే బిజినెస్ మాత్రమే సాగేవి. వాటిని వైసీపీ నేతలు చూసుకునేవారు. కానీ వైసీపీని పాతాళంలోకి నెట్టేసిన ఏడాదికే ఏపీలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఎక్కడ చూసినా పనులు జరుగుతున్నాయి. ప్రజలకు ఉపాధి పెరిగింది. ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నాయి.ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ వృద్ధి పెద్ద రాష్ట్రాల్లో అత్యధికంగా ఉంది. గత ఏడాది జూలైతో పోలిస్తే ఈ ఏడాది జూలైలో జీఎస్టీ వసూళ్లు 14శాతం పెరిగినట్లుగా తాజాగా లెక్కలు వచ్చాయి. మంత్రి నారా లోకేష్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ప్రకటించారు. పెద్ద రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ ముందు ఉంది. జీఎస్టీని పెరుగుదల .. అంటే.. ఆర్థిక వ్యవహారాలు, లావాదేవీల్లో భారీగా పెరుగుదల ఉండటమే. ఇవి ఎంత ఎక్కువగా ఉంటే ప్రజలకు అంత ఎక్కువగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వారికీ ఉపాధి అందుతుంది.ప్రభుత్వం తరపున అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టే నిధుల్లో 30 శాతం వరకూ పన్నుల రూపంలో ప్రభుత్వానికే వస్తాయి. అందుకే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ప్రభుత్వాలకు ఎంతో మేలు చేస్తుంది. ప్రస్తుతం అమరావతి, పోలవరం సహా రాష్ట్రంలో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిధుల సమీకరణకు .. ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాల ద్వారా నిధులు సేకరించి పనులు చేయిస్తున్నారు. గ్రామాల్లో, నగరాల్లో చిన్న చిన్న సందుల్లోనూ సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. ఇలాంటి పనుల వల్ల ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది. ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది..ఏపీలో వ్యాపారవర్గాలకూ హుషారు వచ్చింది. గతంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో..ఐదు వేలో.. పదివేలో అకౌంట్లలో వేసినప్పుడు ఆ డబ్బులతో మాత్రమే ప్రజలు కొనుగోళ్లు చేసేవారు. ఉపాధి అవకాశాలు తక్కువగా ఉండేవి. అయితే ఇప్పుడు అన్ని చోట్లా వ్యాపార వ్యవహారాలు పెరుగుతున్నాయి. రైతులకు ప్రభుత్వం తరపున మద్దతు లభిస్తోంది. మొత్తంగా ఏపీ ఇప్పుడు కాస్త తేరుకుంటోంది. గతంలోలా హుషారుగా పరుగెత్తేందుకు శక్తిని కూడదీసుకుంటోంది. మూడేళ్లలో ఎవరూ ఊహించనంత అభివృద్ధిని చేసి చూపించాలని ప్రభుత్వం పట్టుదలగా ఉంది. సంపద సృష్టి అంటే.. ప్రభుత్వ ఆదాయం పెంచడమే కాదు.. ప్రజల ఉపాధిని పెంచడం కూడా.

# రైతుల నుండి బొప్పాయి కిలో 9 రూపాయలకు తగ్గకుండా కొనాలి

**9 రూపాయలకు తక్కువగా రైతుల నుండి కొంటే వ్యాపారస్తులపై తగిన చర్యలు**

**రాజంపేట సబ్ కలెక్టర్ భావన**

**రైల్వేకోడూరు, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** బొప్పాయి రైతుల నుండి బొప్పాయి కిలో తొమ్మిది రూపాయలకు తగ్గకుండా కొనాలని అంతకు తక్కువగా రైతుల నుండి కొంటె వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకుంటామని రాజంపేట సబ్ కలెక్టర్ భావన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు రాజంపేట సబ్ కలెక్టర్ భావన రాజంపేట ఏ ఎస్ పి మనోజ్ రామనాథ్ హెగ్డే, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుభాషిని కోడూరు తాసిల్దారు అమర్నాథ్ లతో కలిసి గురువారం సాయంత్రం బొప్పాయి రైతుల సమస్యలపై వ్యాపారస్తులు దళారులు సప్లయర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాజంపేట సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 1న జిల్లా కలెక్టర్ బొప్పాయి వ్యాపారస్తులతో సమావేశాన్ని నిర్వహించి ఆగస్టు 6 నుండి బొప్పాయి కిలో పది రూపాయలకు తగ్గకుండా కొనే విధంగా ఒప్పించడం జరిగిందన్నారు. అయితే బొప్పాయి



వ్యాపారస్తులు దళారులు తదితరులు కిలో 08 రూపాయలకు తగ్గించి కొంటున్నారని ఇది రైతులకు చాలా నష్టదాయకంగా ఉంటుందన్నారు. బొప్పాయి కిలో 09 రూపాయలకు తగ్గకుండా కొనాలని అలా కొనకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. చెక్ పోస్టుల దగ్గర వీఆర్వో వి హెచ్ ఓ ట్రాన్స్పోర్ట్ శాఖ సిబ్బంది తదితరులతో కూడిన బృందాలను ఏర్పాటు చేసి లారీలలో వెళ్లే బొప్పాయి 09 రూపాయలకు తగ్గకుండా కొంటున్నారో లేదో తనిఖీ నిర్వహించి పంపాలని రాజంపేట పోలీస్, తహసిల్దార్, తదితర అధికారులను ఆదేశించారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా అధికారులు మరియు సిబ్బంది సేవలందించాలి

**జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**

**రాయచోటి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** ప్రజలందరూ సంతృప్తి చెందేలా అధికారులు మరియు సిబ్బంది సేవలందించాలని, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతిలోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ స్వర్ణాంధ్ర-పి-4 కార్యక్రమం, ఐ విఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు పి 4 కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని మార్గదర్శి బంగారు కుటుంబాలను మ్యాప్ చేసే ప్రక్రియను వేగవంతం చేసి ఆగస్టు 15 కల్లా పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించిన వాటిపై ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు పాస్ బుక్ సర్వే వంటి అంశాలలో ప్రజలందరూ సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పి పి పి మార్గంలో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా కలెక్టర్లు అందరూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎం



ఎస్ ఎం ఏర్పాటుపై పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలు మేరకు సంబంధిత శాఖల వారు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పోలీసులకు పి.టి.యం శివప్రసాద్ నాయ కత్వంలోని బాస్ సంఘానికి మధ్య కుదిరిన సయోధ్య!

**సయోధ్యకు బాటలు వేసిన పార్టీ అధినేత, చిదంబరం పార్లమెంటు సభ్యులు డా" తిరుమావళవణ్ గారు! అన్నమయ్య జిల్లా గారు నేరుగా యంపి తిరుమావళవణ్ గారితో ఫోన్ లో మాట్లాడిన తరువాత సయోధ్యకు అడుగు పడింది.**

**చర్చల కోసం చెన్నై నుంచి మదనపల్లెకు విచ్చేసిన పార్టీ తెలుగు రాష్ట్రాల ఇన్చార్జి బాలసింగం గారు**

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** బాలసింగం గారి ఆధ్వర్యంలో నేడు బాస్ ముఖ్య నాయకులతో మదనపల్లి గారు చర్చించిన తరువాత కుదిరిన సయోధ్య. బుద్ధుని కొండలోని బుద్ధుని విగ్రహాన్ని ధ్వంశం చేసిన సంఘటన దరిమిలా ఇప్పటి వరకు ఏర్పడిన ఘర్షణ వాతావరణానికి మరియు ప్రతిష్టంభనకు ముగింపు పలికేలా చర్చలు సఫలం అయ్యాయి.ఈ నెలరోజులుగా జరిగిన పోలీస్ నోటీసులకు బాస్ ఫిర్యాదులు, సోషల్ మీడియా పోస్టులకు ఇకపై ఫుల్ స్టాప్ పెట్టాలని ఇరువర్గాలు అంగీకరించడం జరిగింది. బుద్ధుని కొండ సమస్య నుంచి సామాజిక పరమైన ఏ సమస్యలు అయిన ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు వెళ్ళే విధంగా పోలీస్ అధికారులు బాస్ నాయకులు అంగీకరించడం జరిగింది. మరియు పార్టీ జాతీయ అధ్యక్షులు డా: తిరుమావళవణ్ గారు ఈ నెల 23 వ తేదీన సంఘటన జరిగిన మదనపల్లి బుద్ధుని కొండను సందర్శించుటకు పోలీసు పెద్దలు అంగీకరించడం జరిగింది. అదే రోజు ధ్వంశమైన తథాగత బుద్ధుని విగ్రహం స్థానంలో




పునఃప్రతిష్ట కార్యక్రమం కూడ వుంటుందని తెలియజేయుచున్నాము.వీసీకే పార్టీ తెలుగు రాష్ట్రాల ఇన్చార్జ్ బాలసింగం గారితో ఆధ్వర్యంలో మదనపల్లి డిఎస్పీ గారితో చర్చించిన కార్యక్రమంలో బాస్ రాష్ట్ర ముఖ్య ప్రతినిధులు కె. వి. రమణ, యు. గణపతి, పాలకుంట శ్రీనివాసులు, ముత్యాల మోహన్, వి .దొరస్వామి పాల్గొన్నారు.

## మాకు మా దేశాల ప్రయోజనాలు ముఖ్యం

# అమెరికాకు తేల్చి చెప్పిన భారత్

**న్యూఢిల్లీ :** భారత్ -అమెరికా సంబంధాలు మరింత దిగజారే సూచనలు కనిపిస్తున్నాయి. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో భారత్ రగిలిపోతోంది. బయటకు అంత ఘాటుగా స్పందించకపోయినప్పటికీ లోలోపల చాలానే కోపం చాలానే ఉందని అర్థమవుతోంది. భారత్‌పై టారిఫ్‌ను మొదట పాతిక శాతంతో మొదలు పెట్టిన ట్రంప్ దాన్ని ఇప్పుడు 50 శాతానికి తీసుకెళ్లారు. దీనిపై సోషల్ మీడియా వేదికలపై మాత్రమే స్పందిస్తున్న భారత్ ప్రభుత్వం నేరుగా ఎక్కడా బహిరంగ వేదికలపై స్పందించడం లేదు. అయితే ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి ఈ అంశంపై పరోక్షంగా స్పందించారు. ట్రంప్ పేరును ప్రస్తావించకుండా రియాక్ట్ అయ్యారు. రైతులే తమకు మొదటి ప్రధాన్యత అని ప్రధాన మంత్రి మోదీ గురువారం అన్నారు. రైతుల సమస్యలపై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.వాస్తవానికి, భారతదేశ హరిత విప్లవం పితామహుడు ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ 100వ జయంతి సందర్భం గా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. న్యూఢిల్లీలో ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ



సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, "మా రైతులకు సంబంధించిన ప్రయోజనాలకు మేము అత్యధిక ప్రాధాన్యతనిస్తాము. భారతదేశం తన రైతులు, పశు పోషకులు, మత్స్యకారుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీపడదు." అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. దీని కోసం నేను మూల్యం చెల్లించాల్సి వస్తుందని నాకు తెలుసు. రైతులు, పశుపోషకుల సంక్షేమం కోసం మేము అన్ని ప్రయ త్నాలు చేస్తాము. వారి ప్రయోజనాల విషయంలో రాజీపడ బోము. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంపై ఖర్చు తగ్గించడం, ఆదాయానికి కొత్త మార్గాలు అన్వేషించడం వంటి లక్ష్యాలపై మేము నిరంతరం పని చేస్తున్నాం. మా ప్రభుత్వం రైతుల శక్తిని దేశ పురోగతికి ప్రధాన వనరుగా భావించింది."భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చాలా కాలంగా చర్చలు జరుగుతున్నా యి, కానీ ఇది ఇంకా ఖరారు కాలేదు. అమెరికా వ్యవసా యం, పాడి పరిశ్రమపై ఒప్పందం చేసుకోవాలని కోరుకుం టోంది. ఒత్తిడి కూడా చేస్తోంది, కాని భారత్ దీనికి సిద్ధంగా లేదు. ఇప్పుడు అమెరికా రష్యా పేరుతో సుంకాన్ని పెంచింది. రష్యా నుంచి భారత్ చమురు కొనడం ట్రంప్‌కు నచ్చలేదు. ట్రంప్ దీనిపై అభ్యంతరం కూడా వ్యక్తం చేశారు. ట్రంప్ మొదట సుంకాన్ని పెంచుతామని బెదిరించారు.ఇప్పుడు బుధవారం (ఆగస్టు 6)న ఈ మేరకు సంతకం చేశారు.

## శ్రీలక్ష్మీదేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలి

**వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** స్త్రీ శక్తికి, మాతృశక్తికి ప్రతిరూపంగా, సనాతన విలువలకు పునాదిగా భక్తి శ్రద్ధలతో ఆచరించే వరలక్ష్మీ వ్రతం తెలుగు సంస్కృతిలో ఎంతో విశిష్ట స్థానం ఉందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పవిత్ర వరలక్ష్మీ వ్రతం ప్రతి కుటుంబంలో శాంతి, ఐశ్వర్యం ఆరోగ్యాలను ప్రసాదించాలని, శ్రీ లక్ష్మీదేవి దివ్య ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ఆయన ఆకాంక్షించారు. శ్రావణమాసంలో జరుపుకునే వరలక్ష్మీ వ్రతం ఎన్నో శుభాలు,సిరిసంపదలు, సంతోషాలు అందించాలని ఆయన అభిలషించారు.ఈ సందర్భంగా ఆడబిడ్డలకు , మహిళలకు ఆయన వరలక్ష్మీ వ్రత శు భాకాంక్షలు తెలిపారు. మహిళాశక్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.


## పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయండి



**అన్నమయ్య జిల్లా ఆగస్టు (ప్రజా జ్యోతి)** మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కె.వి పల్లి మండలం లో నూతన గ్రామ కమిటీలను వేగవంతం చేయడానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకత్వం మండలాల విస్తృతంగా పర్యటిస్తున్నారు మండలంలో బుధవారం రాత్రి మూల హరిజనవాడ లో గ్రామస్తులతో సమీక్ష సమావేశం ఎం ఆర్ పి ఎస్ మండల ఇన్చార్జి సందిపోగల రాము, సీనియర్ నాయకులు శ్రీరాములు వంగల్ల రాజు ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ నిర్మాణం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 18వ తేదీన అన్నమయ్య జిల్లాలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయాలని గ్రామాల్లో యువతి యువకులను సీనియర్ నాయకత్వాన్ని సన్నా ఎత్తం చేస్తూ మందకృష్ణ మాదిగ గారి పోరాట ఫలితాలను తెలియజేశారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బేతపూరి వెంకటరమణ, వంగల్ల వెంకటరమణ, వంగల ఈశ్వరయ్య, పత్తిపాటి కృష్ణయ్య, అమృతపురి నాగరాజు, వంగల్ల యశోద, బేతపూరి పావని, పత్తిపాటి గానమ్మ, వరగాని రాజు తదితరులు పాల్గొన్నారు

## కలియుగం దైవమైనటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకున్న

**రాయచోటి రూరల్ మండలం క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేంద్ర నాయుడు**



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** గురువారం రోజున తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శనం చేసుకున్న కసినేని మహేంద్ర నాయుడు మాట్లాడుతూ ఆ స్వామి అనుగ్రహం రాయచోటి నియోజకవర్గం ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలి ప్రజలు ఆరోగ్యాలతో సిరి సంపదలతో కళకళలాడుతూ ఉండాలని వేడుకునటు ఆయన ఓ ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఐటిడిపి నాయకులు మధు బాబు, సురేష్ కూడా పాల్గొన్నారు

## సువేందు అధికారి కాన్వాయ్‌పై దాడి.. జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం


**దిల్లీ:** పశ్చిమ బెంగాల్‌లో ప్రతిపక్ష నేత, భాజపా కీలక నేత సువేందు అధికారి కాన్వాయ్‌పై ఇటీవల జరిగిన దాడి ఘటనపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూచ్ బెహర్‌లో ఆయన కాన్వాయ్‌పై టీఎంసీ గూండాలు దాడికి పాల్పడ్డారని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ దాడి పోలీసుల సమక్షంలోనే జరగడం ఇంకా ఆందోళనకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ ఘటన మమతా బెనర్జీ ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయనడానికి నిదర్శనమన్నారు. ఇది కేవలం ఒక ప్రజాప్రతినిధిపై జరిగిన దాడి కాదు.. ప్రజాస్వామ్యంపైనే జరిగిన దాడిగా అభివర్ణించారు. తాను సువేందు అధికారికతో మాట్లాడి ఆయన పరిస్థితి గురించి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. బెంగాల్‌లో ఒక ప్రతిపక్ష నేతకే రక్షణ లేకపోతే.. ఇంకా సామాన్య ప్రజల దుస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చన్నారు. ఇలాంటి చట్ట వ్యతిరేక, రాజకీయ హింసాత్మక ఘటనలకు మమతా బెనర్జీ జవాబుదారీగా ఉండాలన్నారు. మరోవైపు, ఇటీవల భాజపా ఎమ్మెల్యేలపై దాడికి నిరసనగా మంగళవారం సువేందు అధికారి జిల్లా ఎస్పీకి మెమోరాండం ఇచ్చేందుకు వెళ్తుండగా అనుమానిత తృణమూల్ కాంగ్రెస్ నేతలు ఆయన కాన్వాయ్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆయన వాహనం ధ్వంసమైంది. ఈ ఘటనలో మంత్రి ఉదయాన్ గుహాతో పాటు మొత్తం 41 మంది వ్యక్తులపై భాజపా ఫిర్యాదు చేసింది. ఇప్పటివరకు పోలీసులు కూచ్ బెహర్‌లో పలుచోట్ల ఏడుగురిని అరెస్టు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు.

# అక్షర ఆంధ్ర" కార్యక్రమంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన వయోజన విద్య శాఖ

**రాయచోటి, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** అక్షర ఆంధ్ర కార్యక్రమంపై అన్నమయ్య జిల్లా వయోజన విద్యాశాఖ రాయచోటిలోని డైట్ కళాశాలలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వయోజన విద్య నోడల్ ఆఫీసర్ సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ... అక్షర ఆంధ్ర మరియు ఉల్లాస్ (సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసంపై అవగాహన) కార్యక్రమాల పై వివిధ అంశాలను శిక్షణ తీసుకుంటున్న వారికి వివరించారు. ఈ పథకం లేదా కార్యక్రమంలో సమాజంలోని వివిధ వృత్తులలో ఉన్న 15 సంవత్సరాల పైబడిన వయోజనులను దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చిన కార్యక్రమం అన్నారు. ముఖ్యంగా ఎస్ హెచ్ జి లబ్ధిదారులు, ఆయాలు, వంట వండేవారు, వివిధ రకాల సహాయకులు, వివిధ కార్యాలయాల కాపల దారులు, తదితరులను అక్షరాస్యులుగా చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. 2025-26 సంవత్సరానికి



అన్నమయ్య జిల్లాకు 85605 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే లక్ష్యంతో కార్యక్రమం రూపొందించబడిందన్నారు. దీనికి సంబంధించిన సర్వే ని త్వరగా పూర్తిచేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ సత్యనారాయణ, ఏ పీ ఎం లు,




సీఎంఎం లు, ఎండిఓ లు, ఎంఈఓ లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి కల్పన కార్యక్రమంలోని ఏపీవోలు, జిఎస్డబ్ల్యూఎస్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎల్.సి రమేష్ యాదవ్‌పై దాడి అమానుషం

## వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఖండన

**రాయచోటి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పైజరిగిన దాడి అమానుషమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీపై దాడి చేయడం ఎంతవరకు న్యాయసమ్మతమని ప్రశ్నించారు.ఎన్నికల ప్రచారానికి వెళ్లే ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు చేతులు ఎత్తేయడం, ఓ డీఐజీ స్థాయి అధికారి దానిని పత్తి వ్యాపారంగా అభివర్ణించడం ప్రజాస్వామ్య విలువలను దిగజార్చుతుందన్నారు. ఒక గ్రామంలో వాహనం అడ్డగించి, దానిని ధ్వంసం చేయడం, బీసీ వర్గానికి చెందిన రమేష్ యాదవ్‌గారిపై, అలాగే వేల్పుల రాము అనే వ్యక్తిపై దాడులు చేయడం ఆధారంగా అధికార పార్టీ దౌర్జన్యంపై ఆధారపడుతోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు. రమేష్ యాదవ్‌ను ఫోన్‌లో పరామర్శించినప్పుడు దేవుడి దయతో నేను ప్రాణాలతో బయటపడ్డాను అని ఆయన చెప్పడం తనను బాధించిందన్నారు. రమేష్ యాదవ్ పై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ దాడుల వెనుక ఉన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

**గత జగన్ ప్రభుత్వంలో బిసి మహిళలకు ఇచ్చిన పథకాలకు కూటమి ప్రభుత్వం తాళం...**

**రక్షణ చట్టం ఏమైంది...?**

బిసిలను రక్షించాల్సిన ప్రభుత్వం వారిపైనే దాడులకు దిగుతోంది.. బిసి లకు రక్షణ చట్టం తెస్తానని చంద్రబాబు ఎన్నికల సమయంలో చెప్పారని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో బిసి లు దాడులకు గురవుతున్నారన్నారు.50 ఏళ్ళు నిండిన వారికి పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ ఆలోచనలు చేయడం లేదన్నారు.గత జగన్ ప్రభుత్వం బీసీ మహిళలకు అందించిన చేయూత,ఆసరా పథకాలను ఎత్తివేసి మోసగించరన్నారు. ఈ పథకాల స్థానంలో మహిళలకు ఏమీ ఇవ్వకపోయారన్నారు. మగ్గం ఉన్న చేనేతలకు క్రమం తప్పకుండా ఏటా రూ 24 వేలును గత జగన్ ప్రభుత్వం అందించేదని,ఇప్పుడు చేనేతలకు



ఈ పధ్నాలుగు నెలలలో ఏ పథకం అందివ్వలేదన్నారు.200 యూనిట్లు వరకు విద్యుత్ ను ఉచితంగా ఇస్తామని చెప్పుచుండడం అది పెద్దగా చేనేతలకు ఉపయోగ పడదన్నారు.గత ప్రభుత్వంలో చేనేతలకు మెటీరియల్ కొనుగోళ్లకు ఏడాదికి అందించిన రూ 24 వేలు కు స్థానంలో రూ 50 వేలు అందించే ఏర్పాట్లు చేయాలని, అలాంటి ఏర్పాట్లపై ఆలోచనలు చేయకుండా బీసీలపైన దాడులు చేసి,తీవ్రంగా గాయపరచడం దుర్మార్గమన్నారు.

# సేవకుడు కావాలా,,దోపిడిదారుడు కావాలా

**టిడిపి కి ఓటు వేస్తే అభివృద్ధి సంక్షేమం. వైసీపీకి ఓటు వేస్తే మునిగిపోతుంది.**

**సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి మీ ముద్దుబిడ్డని గెలిపించుకోండి.**

**రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి గారు,రాయలసీమ జోన్ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి , శాప్ చైర్మన్ రవి నాయుడు, ఖాదీ చైర్మన్ కేకే చౌదరి,**

**ఒంటిమిట్ట ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** ఒంటిమిట్ట జడ్పిటిసిగా మీకు సేవ చేసేవారు కావాలా లేక దోపిడీదారులు భూ కబ్జాదారులు కావాలో ఒంటిమిట్ట మండల ప్రజలు తెలుసుకోవాలని, ఇప్పటికే కోట్ల రూపాయల అవినీతితో అవినీతి తిమింగలం గా మారిన వైసీపీ అభ్యర్థి కి ఓటు వేయడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని, మరింత దోచుకోవడం తప్ప మండల ప్రజలకు మేలు జరగదని, అదే టిడిపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేసే అవకాశం ఉంటుందని, అలాగే ప్రభుత్వం తరపున ఒంటిమిట్ట మండలానికి పెద్ద ఎత్తున నిధులు వచ్చే అవకాశం ఉందని దీపక్ రెడ్డి తెలియజేశారు. ఒంటిమిట్టని ఆంధ్ర భద్రాద్రిగా నిర్ణయించింది, సోమశిల బ్యాక్ వాటర్ ఒంటిమిట్ట చెరువుకి శ్రీరామ ఎత్తిపోతల ద్వారా రైతాంగానికి త్రాగునీరు నింపింది, ఒంటిమిట్ట అభివృద్ధికి పాటుపడింది చంద్రబాబు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ అని, కావున ఒంటిమిట్టకు అన్ని విధాల అండగా ఉండి అభివృద్ధికి తోడ్పడే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు తెలియజేశారు ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో రాజంపేట అబ్జర్వర్ చిట్టిబాబు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వాహిద్ హుస్సేన్, రాజంపేట జనసేన నాయకులు శ్రీనివాసరాజు, రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్



హుస్సేన్, ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి, కూటమి ప్రభుత్వ ముఖ్య టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడిబాబు గారు బీసీల చట్టం చేస్తానని బీసీల పైన దాడులు చేసే వారికోసం చట్టం తెచ్చారు

ఈవీఎంల ట్యాంపరింగ్ చేసినంత ఈజీ కాదు ప్రజా బలంతో గెలవడం

ప్రజలకు మంచి చేసి ఉంటే ఎందుకు భయపడుతున్నారు కూటమి నాయకులు

వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్

**రాయచోటి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గారి పై దాడి చేయడం రాష్ట్ర మొత్తం మీద బడుగు బలహీన వర్గాల పైన దాడి చేసినట్టే అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. బిసి నాయకులతో కలిసి జ్యోతిరావు పూలే గారికి నివాళులర్పించి అనంతరం జ్యోతిరావు పూలే దగ్గర బీసీలపై దాడులకు తెగబడుతున్న కూటమి నాయకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని జ్యోతిరావు పూలేకి విన్నవించుకోవడం జరిగినదిచంద్రబాబు నాయుడు అధికారంలో రావడానికి బీసీల చట్టం తెస్తానని ఈరోజు బీసీలపై దాడులు చేసేవారి కోసం చట్టం తెచ్చారుబాబు గారు ప్రజలకు మంచి చేసి ఉంటే రెండు జెడ్పిటిసి ఎలక్షన్ల కోసం ఎందుకు భయపడుతున్నారు మీరు ప్రజాబలం ముందు ఓడిపోతారని మీకు భయం పుట్టినది బాబు గారు కుటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ కాకుండా ఎన్నో అబద్ధపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చి ఈరోజు ప్రజాసంక్షేమ పక్కనబెట్టి ప్రశ్నించే వాళ్ళ పై దాడులు చేస్తున్నారుఈవీఎం ట్యాంపరింగ్ చేసినంత ఈజీ కాదు ప్రజా బలంతో గెలవడం ఇకనైనా ప్రజల మనసులు గెలవడం తెలుసుకోండి బాబు గారుఅబద్ధపు హామీలు ఎల్లో మీడియాతో కాలం గడుపుతున్న చంద్రబాబు గారుకూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడిసిపోయినది కానీ ఇంతవరకు బడుగు బలహీనవర్గాల పైన దాడులు మాత్రం ఆగలేదు బాబు గారు నమ్మి ఓటేసిన పాపానికి




ఈరోజు నెత్తి నోరు కొట్టుకుంటున్న రాష్ట్రపజాలు పులివెందుల జడ్పిటిసి ఎలక్షన్లో ఓడిపోతామన్న భయంతోనే ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గారి పైన దాడికి తెగబడ్డారు తెలుగు తమ్ముళు పోలీసుల అండదండలతో రాక్షస పాలన సాగిస్తున్న కూటమి నాయకులు పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని బడుగులు బలహీన వర్గాల పైన దాడులు చేయడం మానేసి బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు మీరూ చెప్పిన హామీలు నెరవేర్చి వాళ్లను ఆర్థిక అభివృద్ధిలోకి తేవండి బాబు గారు కూటమి నాయకులు జెడ్పిటిసి అభ్యర్థిని ప్రజా ఓటు బలంతో గెలవండి అంతేగాని బడుగు బలహీన వర్గాల పైన దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసి ఓటింగ్ జరగకుండా రిగ్గింగ్యాల గోపాల్పడి గెలవాలని చూస్తున్నారు కూటమి నాయకులు ఇలాంటి నీచవ సంస్కృతిని పక్కనపెట్టి ప్రజాబలంతో గెలవండి అని వైఎస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో. రామాపురం జడ్పిటిసి మసాలా వెంకటరమణ. రాష్ట్ర బీసీ సెల్ నాయకులు ఆర్ల సుబ్బయ్య. రేపన సంజీవయ్య. అంబాబత్తిన రమేష్. అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సాంబశివ. సర్పంచ్ ఈశ్వర. రాయచోటి పట్టణ అధ్యక్షులు నవాజ్. బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజ్ యాదవ్. సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు నరేష్. మాజీ ఎంపీటీసీ శివయ్య. శాలివాహన అధ్యక్షులు నాగేంద్ర. రజక సంఘం అధ్యక్షులు జగదీష్. వైఎస్ఆర్సిపి నాయకులు సురేష్ కుమార్ రెడ్డి. అశోక్. పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఇంతియాజ్. మహబూబ్ బాషా. సుబ్బరాయుడు. గొల్లమొదివిడు శివ. పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## పులివెందులలో కూటమి ప్రభుత్వం దారుణ దౌర్జన్యం

**, రౌడీయిజం చంద్రబాబు నైజం.**

**ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దౌర్జన్యం అప్రజాస్వామికం.**

**వైఎస్ఆర్ సీపీ స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రెటరీ బత్తల వెంకటరమణ**




**అన్నమయ్య జిల్లా ఆగస్టు 07(ప్రజా జ్యోతి)** వైఎస్ఆర్ సీపీ నాయకులపై జరిగిన దాడి దారుణం-కూటమి ప్రభుత్వం దుర్మార్గపు పాలన చేస్తుంది. వైఎస్ఆర్ సీపీ స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రెటరీ బత్తల వెంకటరమణ. పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోందని వైఎస్ఆర్ సీపీ స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ బత్తల వెంకటరమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి నాయకులపై దాడి చేయడం నిన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గారిపై మరియు వైఎస్ఆర్సిపి నాయకులపై దాడి చేయడం చాలా బాధాకరం పులివెందుల నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా హింస అనేది లేదు. ఏ ఎన్నికలు జరిగినా ప్రశాంతంగా, ప్రజాస్వామ్య యుతంగా జరిగేవి.నేడు జరుగుతున్న పులివెందుల జడ్పిటిసి ఎన్నికల ప్రచారంలో హింస తారా స్థాయికి చేరింది, నేడు ఏకంగా ఎమ్మెల్సీ బీసీ నాయకుడు అయినా రమేష్ యాదవ్ గారిపై పాశవికంగా దాడి చేసి గాయపరచడమే కాకుండా అతని కారును నాశనం చేయడం చాలా బాధాకరం.ప్రశాంతంగా ఉన్న రాయలసీమ పల్లెల్లో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి నాయకులు ఫ్యాక్షన్ భూతన్ని నిద్ర లేపారని అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చేతి పంపుల ద్వారా పేదలకు ఉపశమనమందించిన బాపట్ల ఎమ్మెల్యే




**బాపట్ల ఆగష్టు 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కేటాయించిన నిధులతో కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో 23 కొత్త చేతి పంపులు ఏర్పాటు చేశారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు మరియు ప్రజా ప్రయోజనార్ధం పబ్లిక్ ప్రదేశాల్లో ఈ పంపులు వేయడం జరిగింది.ఈ మేరకు ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ, పేదలకు అవసరమైన త్రాగునీరు అందించే దిశగా ఎమ్మెల్యే చూపిన ఆసక్తి అభినందనీయం,అని పేర్కొన్నారు. అలాగే, గ్రామంలో నిర్వహించిన సమగ్ర సర్వేలో గుర్తించిన మిగిలిన పేదలకు కూడా త్వరలో పంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బాషా, గ్రామంలో ఏర్పాటైన పంపులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో, శ్మశాన వాటిక స్నానాల స్థలంలో కూడా చేతి పంపులు ఏర్పాటు చేసిన ఎంపీటీసీకి స్థానికులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ ఇంచార్జి మునిపల్లె చిన్నా, కార్తీక్ యాదవ్, షరీఫ్ యాదవ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికపై పార్టీ నేతలు,

**ఒంటిమిట్ట ఉప ఎన్నికపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారితో మరియు టీడీపీ జోన్ 4 ఇన్ ఛార్జ్ దీపక్ రెడ్డిల తో చర్చించిన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు**

**కార్యకర్తలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిశా నిర్దేశం**





**ఒంటిమిట్ట ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** గురువారం రోజు సాయంత్రం మంత్రి మండిపల్లి గారు మాట్లాడుతూ ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోసం నాయకులంతా సమన్వయంతో కలిసి పనిచేయాలి స్థానికంగా పార్టీలో నాయకుల మధ్య అంతర్గత విభేదాలు ఉన్నా.. పార్టీ నిర్ణయమే శిరోధార్యం విభేదాలు పక్కన పెట్టి పార్టీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉంది ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది క్షేత్రస్థాయిలో పార్టీ నేతలు, కార్యకర్తలు నిరాశపడాల్సిన అవసరం లేదు.. వచ్చే 4 ఏళ్లలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసే వారికి ఖచ్చితంగా పార్టీ అవకాశం కల్పిస్తోంది

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాజంపేట నూతన సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన



**రాయచోటి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** రాజంపేట సబ్ డివిజన్ నూతన సబ్ కలెక్టర్ గా నియమింపబడిన హెచ్ ఎస్ భావన, బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావనని అభినందించి, రాజంపేట డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# తిరుపతి పార్లమెంటు రహదారి సమస్యలపై లోక్‌సభలో గళమెత్తిన తిరుపతి ఎంపి గురుమూర్తి

**ఆగస్ట్ 7 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలోని రహదారి సమస్యలపై కేంద్రం స్పందించింది. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ సమాధానమిచ్చారు. జాతీయ రహదారి -16 పై సూళు ్ళరుపేట వద్ద, జాతీయ రహదారి -716 పై కరకంబాడి వద్ద ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం గతంలో ఇచ్చిన విజ్ఞప్తులపై కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యల వివరాలు కోరారు. శ్రీకాళహస్తి-తడ, గూడూరు-రాపూరు-రాజంపేట, ఊతుకోట-తడ రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చమని అభ్యర్థిస్తూ ప్రభుత్వానికి వినతులు అందాయా, అలా అయితే సాధ్యాసాధ్యాల అధ్యయన వివరాలు, బడ్జెట్ కేటాయింపుల వివరాలు తెలుపమని కోరారు. ఇదే అంశాలపై గతంలో కేంద్ర మంత్రికి పలుమార్లు ఎంపి విజ్ఞప్తి చేశారు. కాగా నేడు ఇదే అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావించారు. జాతీయ రహదారి-16 పై సూళ్ళూరుపేట షార్ సర్కిల్ వద్ద కి.మీ 81.050 వద్ద రోటరీ జంక్షన్, పాదచారుల కోసం కిమీ 80.970 వద్ద ఇప్పటికే అండర్‌పాస్ లను అభివృద్ధి చేసినట్లు మంత్రి గడ్కరీ గారు వెల్లడించారు. ఇవి తడ-నెల్లూరు వరకు ఉన్న జాతీయ రహదారి నాలుగు లైన్ల ప్రాజెక్టులో భాగంగా పూర్తయ్యాయని తెలిపారు. కరకంబాడి వద్ద చిన్నఒరంపాడు నుంచి రేణిగుంట జాతీయ రహదారి 716 నిర్మాణంలో బాగంగా రెండు ముఖ్యమైన అండర్ పాస్‌ల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు. కి.మీ 118.057 వద్ద కరకంబడి రైల్వే క్రాసింగ్ దగ్గర లైట్ వెహికులర్ అండర్‌పాస్, కి.మీ 118.885 వద్ద కట్టపుట్టాలమ్మ ఆలయం సమీపంలో వెహికులర్ అండర్‌పాస్ నిర్మించనున్నారని తెలియజేశారు. ఈ ప్రాజెక్టును 28 జనవరి 2025న కాంట్రాక్ట్ ద్వారా అప్పగించారని అన్నారు. ఈ పనులు మొదలయ్యాక తరువాత రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. అదేవిధంగా, అయితే, రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలన్న ప్రతిపాదనలు కేంద్రానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. కాని ఈ రహదారుల నిర్మాణం కోసం ఎలాంటి అధ్యయనం, ఆమోదాలు, బడ్జెట్



కేటాయింపులు లేవని స్పష్టం చేశారు. ఈ రహదారుల పరిశీలన ప్రస్తుతానికి ట్రాఫిక్ రద్దీ, కనెక్టివిటీ అవసరాలు, ప్రాధాన్యత క్రమం ప్రకారం ప్రధానమంత్రి గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా జరుగుతోందని పేర్కొన్నారు.

# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**ఆగస్ట్ 7 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హ్యాండ్లూమ్ పవర్ వాక్ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి లోని ఎన్.ఎస్.ఎస్. బ్యూరో మరియు యూనిట్లు సంయుక్తంగా, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ , తిరుపతి సహకారంతో 2025 ఆగస్టు 7వ తేదీ ఉదయం 10:30 గంటలకు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో హ్యాండ్లూమ్ పవర్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ వి. ఉమా గారు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజిని గారు, విభాగాధిపతులు, డీన్లు, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమై, ఉపకులపతి గారు స్వయంగా పవర్ వాక్‌ను ప్రారంభించి, చేనేతను ప్రోత్సహించడంలో తన నిబద్ధతను ప్రదర్శించి విద్యార్థులకు ప్రేరణగా నిలిచారు. సందర్భంగా ప్రొఫెసర్ ఉమ గారు మాట్లాడుతూ, భారతదేశపు సంపన్న







సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే చేనేత పరిశ్రమను పరిరక్షించడం, ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. 2025 ఆగస్టు నుండి ప్రతి నెలా 7వ తేదీన చేనేత వస్త్రాలను ధరించడం ద్వారా చేనేత కార్మికులకు మద్దతుగా ఉండాలని అధ్యాపకులను ప్రోత్సహించారు తదనంతరం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజిని గారు చేనేత వస్త్రాలను ధరించే ప్రతిజ్ఞను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు మరియు విద్యార్థులతో కలిసి చేపట్టారు. చేనేత వస్త్రాల ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు విశేష ఉత్సాహం కనబరిచారు. చీరలు, దుస్తులు, శాలువాలు మొదలైన సంప్రదాయ చేనేత వస్త్రాలతో విశ్వవిద్యాలయ వాతావరణం భారతీయ సంప్రదాయ సౌందర్యంతో అలరారింది. ఈ కార్యక్రమం ద్వారా చేనేత ఉత్పత్తులపై అవగాహన పెరిగింది. విద్యా సమాజంలో చేనేతను జీవనశైలి భాగంగా స్వీకరించాలనే సందేశం విజయవంతంగా వ్యాపించింది. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐ.వి. లలితాకుమారి , ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు డా. పి. మాధవి , డా. వై. అనిత , డా. బి. విశాలి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

# దృఢమైన ఎదుగుదలకు ప్రకృతి ప్రసాదించిన వరమే తల్లిపాలు

**ఆగస్ట్ 7 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్లు 3 మరియు 13 సంయుక్తంగా తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఈరోజు కుంట్రపాకం గ్రామంలో తల్లిపాల విశిష్టతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారిణులు డాక్టర్ నీరజ, డాక్టర్ సుజాత మాట్లాడుతూ, తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహించే లక్ష్యంగా 1992 లో దీనిని ప్రారంభించారని, ప్రతి శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు కీలకమని, శిశువుకి అవసరమైన అన్ని రకాల పోషకాలు ఇందులో ఉండడం వలన విధిగా 6 నెలల వరకు తల్లి పాలు పట్టాలని, బిడ్డకు ఇది ఒక సహజ టీకా గా వ్యవహరించి, రోగ నిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లు దరిచేరనీయక శిశువు వికాసానికి తోడ్పడతాయని చెప్పారు. రకరకాల అపోహల వల్లా, అవగాహన రాహిత్యం వల్ల తల్లి పాలను బిడ్డకు అందించని కారణంగా శిశు మరణాలు, ఊబకాయం, శ్వాసకోశ వ్యాధుల తో వేల మంది చిన్నారులు బాధపడుతున్నారని, రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్ల తో అనేక మంది తల్లులు తల్లడిల్లుతున్నారని చెప్పారు. వీటన్నిటికీ చక్కటి పరిష్కారం తల్లిపాల సంస్కృతి. ఇది నెరవేరాలంటే, బాలింతలకు శారీరక మానసిక మరియు సామాజిక మద్దతు అవసరమని, కుటుంబ సభ్యులు ఆమెకు, సరిఅయిన వాతావరణం, విశ్రాంతి, ఆహారం సంరక్షణ విషయంలో సహాయం అందించాలని, వైద్యులు సరైన మార్గదర్శకాలు నిర్దేశించాలని, అలాగే పని చేయు స్థలాలలో సెలవుల తో పాటుగా పాలు అందించుటకు అనువైన సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ శ్రీమతి శుభా పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ, తన పంచాయతీలోని బాలింతలు ,బిడ్డకు




విధిగా తల్లి పాలు పట్టించి, తల్లీ, బిడ్డా ఆరోగ్యంగా ఉండేలా అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘమిత్ర చెంచులక్ష్మి, 40 మంది బాలింతలు, గర్భవతులు, స్వయం సహాయక బృంద మహిళలు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# తల్లిపాలు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

**ఆగస్ట్ 7 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం,మహిళా అధ్యయన కేంద్రం ప్రాజెక్ట్ అసోసియేట్ డాక్టర్ టి. చైతన్య వెంకటపతి నగర్ లోని అంగణవాడి కేంద్రం నందు గర్భిణీ స్త్రీలకు మరియు పాలు ఇచ్చే తల్లులకు 07-08- 25వ తేదీన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. టి చైతన్య తల్లిపాల విశిష్టతను గురించి వివరిస్తూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని సూచించారు. ఈ పాలు శిశువుకు దివ్య ఔషధంగా పనిచేస్తాయని చెప్పారు ఈ పాలతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని తెలిపారు ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కూడా అందించాలని చెప్పారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారని 2025 వ సంవత్సరం తీమ్ ను గురించి తెలియజేశారు. శిశువుకు ఆరోగ్యమైన పెరుగుదల, సక్రమమైన అభివృద్ధికి తల్లిపాలు ఒక వరం, సురక్షితం, పౌష్టికాహారం, అన్ని పోషకాలు అందించి చిన్న వయసు నుండి ఎలాంటి తీవ్రమైన వ్యాధులు రాకుండా రక్షించే అమృతం, తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, రొమ్ము క్యాన్సరు మరియు అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. ధనలక్ష్మి, ఆశా వర్కర్లు అంగణవాడీ టీచర్ మహిళా అధ్యయన




కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ డాక్టర్ ఎం ఇంద్రాణి, పాలు ఇచ్చే తల్లులు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వరయ నమః శ్రీ షిరిడి సాయినాధయ నమః





అఖండ గోదావరి నది తీరంలో గల పోలవరం గ్రామంలో గల శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయం ఈరోజు మన పోలవరం వాస్తవ్యులు కీ : శే శ్రీ బట్రెడ్డి. సత్యనారాయణ గారి ది: 09-08-2025 తేది శనివారం వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఈరోజు అన్న సమారాధన చేయుచున్నారు. ఇట్లు ఆలయ కమిటీ శ్రీ దత్తసాయి సేవా సంఘం పోలవరం

## ప్రజల శ్రేయస్సు కోసం గుమ్మనూరు జయరాం కృషి

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నియోజకవర్గం ప్రజలకోసం నిరంతరం కృషి చేస్తున్నారు. పామిడి ప్రభుత్వ ఆసుపత్రి నందు దాదాపుగా సంవత్సరం నుండి బయో కేమిస్ట్రి 25 లక్షల రూపాయల



పరికరం పనిచేయడం లేదు. ఈ విషయం పై కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి తెలపగా ఎమ్మెల్యే జయరాం ఏంటనే స్పందించి ఉన్నంతధికారులతో మాట్లాడి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అధికారుల స్పందించి గురువారం వచ్చి పరిశీలించి రిపేర్ చేసి ప్రజలకు ఉపయోగించే విధంగా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి, పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్ ఈ సందర్భంగా తెలిపారు.

## నిత్యపూజస్వామి కోనలో తాత్కాలిక షాపు దక్కించుకున్న విజయ భాస్కర్

**సిద్ధవటం ఆగస్టు 07** సిద్ధవటం మండలం వన్ తాటి పల్లె పంచాయతీ లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానము కు సంబంధించి 01-09-2025 నుండి 31-08-2026 వ తేది వరకు కొండ పై తాత్కాలిక షాపును(లడ్డు విక్రయం కొరకు ) పెట్టుకోవడానికి హక్కును పొందటానికి వేలం పాట లో సిద్ధవటం



గ్రామానికి విజయ భాస్కర్(కర్నా) 1లక్ష 43 వేల రూపాయలకు గత రెండు రోజుల క్రితం దక్కించుకోవడం జరిగింది ఈ సందర్భంగా విజయ భాస్కర్ మాట్లాడుతూ భక్తి భావం దైవచింతనతో నిత్యపూజ స్వామి భక్తుడుగా వేదం పాట నిర్వహించే కార్యక్రమానికి హాజరై హెచ్ పాట పాడి దక్కించుకున్నారని పేర్కొన్నారు

## ఫీల్డ్ అసిస్టెంట్ లు సక్రమంగా విధులు నిర్వహించాలి.

**యాక్టీవ్ వేతనదారులకు ఇకెవైసి చేయించాలి.**

**ఏపిడి జివి కె మల్లికార్జునరావు.**




**పోడూరు, ఆగస్టు 7,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ లు సక్రమంగా విధులు నిర్వహించాలని ఏపిడి జి వి కె మల్లికార్జునరావు ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం తణుకు క్లస్టర్ స్థాయిలో ఆచంట, పోడూరు మరియు పెనుగొండ మండలాల యొక్క అన్ని పంచాయతీ ల ఫీల్డ్ అసిస్టెంట్ లకు జియో టాగింగ్,జియో పెన్సింగ్ ఫేస్ అటెండెన్స్ పై శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా తణుకు క్లస్టర్ ఏపిడి జి.వి.కె మల్లికార్జున రావు మాట్లాడుతూ యాక్టీవ్ వేతనదారులకు ఇకెవైసీ చేయించాలనిసూచించారు. ఆగస్టు 15 నుండి రాష్ట్రం అంతా ఎన్ఎంఎంఎస్ హాజరు అంత పేస్ అతెంటికేషన్ హాజరు ఇంప్లీమెంట్ చేయనున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ లు అందరూ అప్రమత్తం గా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈకార్యక్రమం లో ఎంపీడీఓ బి.ఎస్ఎల్ మంగ కుమారి ,జిల్లా రీసోర్స్ పర్సన్స్ డిఆర్పి కె .బాబురావు , ఎన్ రవి వర్మ , పోడూరు, పెనుగొండ, ఆచంట మండలాల టిఏలు,సిఒ లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లు హాజరయ్యారు.

## గండేపల్లి మండలంబిసి సెల్ అధ్యక్షుడిగా కారుకొండ శ్రీనివాస్

**ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం నీలాద్రిరావు పేట గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు బీసీ యాదవ కులానికి చెందిన కారుకొండ శ్రీనివాస్ ను గండేపల్లి మండలం బీసీ సెల్ అధ్యక్షుడిగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియమించారుఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలు అత్యధికలందరూ



తెలుగుదేశం పార్టీ మద్దతుదారులని గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నానని గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు,మండల టిడిపి నాయకులు కందుల చిట్టిబాబు,జెడ్ రాగంపేట సొసైటీ చైర్మన్ కందుల కొండయ్య చౌదరి (బాబ్జి), నీలాద్రి రావు పేట టిడిపి అధ్యక్షులు కురుకూరి వీర వెంకట చౌదరి సహకారంతో రేపు రాబోయే 2029 ఎన్నికల లో టిడిపి విజయం సాధించేందుకు ఇప్పటినుంచి కష్టపడి పని చేస్తామని అన్నారు.శ్రీనివాస్ కి కురుకూరి రమేష్,ఎంపీటీసీ గోవిందు,కట్టు అప్పారావు,దార బల్ల అబ్బు,దేవర సత్తిబాబు, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

# శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహణ

**రాయచోటి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ గురువారం నాడు కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ %-% "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" అన్న నినాదాన్ని వినిపిస్తూ, చెట్లు నాటడం వలన ఏర్పడే పచ్చదనం, శుద్ధమైన వాయువు, కాలుష్య నివారణ, సమయానికి వర్షాలు, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత వంటి అంశాలను వివరించారు. మానవాళి భవిష్యత్తు హితం కోసమే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పారిశ్రామికీకరణ నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న రీఫారెస్టేషన్ కార్యక్రమాలలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ %-% "చెట్లు నరికితే ఇక్కట్లు, చెట్లుప్రగతికి మెట్లు" అని, ప్రతి విద్యార్థి కనీసం ఒక్క మొక్కను నాటి, దానికి జీవం పోసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆక్సిజన్ నిల్వలు పెరిగేలా చేయాలంటే మనందరం కలిసి మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ శ్రీ కె. రెడ్డయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ కమిటీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా నాటిన



మొక్కల సంరక్షణ బాధ్యతను విద్యార్థులే స్వీకరించగా, ఈ కార్యాచరణ ప్రతి సంవత్సరం చేపట్టాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే ప్రతిజ్ఞను కూడా విద్యార్థులు చేశారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు ఎన్‌ఎస్‌ఎస్ బృందం ప్రత్యేక కృషి చేసింది.

# ఘనంగా స్వామినాధన్ శతజయంతి వేడుక.

**పోడూరు / ఆచంట, ఆగస్టు 7,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**రైతు, ప్రజాసంఘాల ఆద్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాత హరిత విప్లవకారుడు, వ్యవసాయ జాతీయ కమీషన్ చైర్మన్ డాక్టర్ ఎం.ఎస్ స్వామినాధన్ శతజయంతి సభను ఆంధ్రప్రదేశ్ రైతు,కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆద్వర్యంలో గురువారం ఆచంటలో మృత్యుంజయ సొసైటీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈసభకు రైతుసంఘం నాయకులు నెక్కంటి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఆయన చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిమామిడి శెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ స్వామి నాథన్ దేశ వ్యవసాయ రంగంలో తీసుకొచ్చి మార్పులతో రైతుల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. 1980వ దశకంలో హరిత విప్లవం పేర వరి, గోదుమ వంటి పంటల్లో నూతన వంగడాలు సృష్టించి దేశంలోనూ, ప్రపంచ దేశాల్లోనూ ఆహార కొరత తీర్చిన మహానీయుడని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి అనేక దేశాలలో ఆయనకు సకల సౌకర్యాలు కల్పిస్తాము మాదేశానికి సేవచేయండని అన్నా ఆయన మాతృదేశానికి వచ్చి చివరి శ్వాస విడిసే వరకు అనేక రకాలుగా దేశానికి, రైతాంగానికి సేవ చేశారన్నారన్నారు. 2020 లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల వ్యవసాయ చట్టాలు రద్దుతో పాటు ప్రధానంగా రైతాంగానికి స్వామినాథన్ చేసిన సిఫార్సులు. కనీస మద్దతు ధర, గ్యారంటి చట్టం చేయాలని, పంటకు పెట్టుబడి అవసరాలకు సరిపడా ప్రభుత్వాలు బ్యాంకు పరపతి కల్పించాలని, పెట్టుబడికి అదనంగా యాభై శాతం కలిపి ఇవ్వాలన్న డిమాండ్లపై దేశంలో 13 నెలల పాటు ఉద్యమం జరిగిందన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన సాధించిన హరిత విప్లవం ఫలాలు రైతులకు, ప్రజలకు దక్కకుండా విదేశాంగ విధానాలు అమలుచేసి దెబ్బ



తీస్తున్నాయన్నారు. స్వామినాథన్ ఆశయ సాధనకోసం ప్రజలంతా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, రైతులు పి.మోహన్, జయరాజు, కె. సత్య నారాయణ, బి .రంగారావు, జి. రంగారావుఎం .రామ లింగేశ్వరరావు కె.పెద్దిరాజు కె.బాలకృష్ణ, ఎం.రామకృష్ణ, బి.దుర్గా, ఎం.పెద్దింట్లు,ఎం.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# భజన కార్యక్రమాన్ని భగ్నం చేశారంటూ ఆలయ ముక్క ద్వారం వద్ద ధర్నా







**సిద్ధవటం ఆగస్టు 7** ఒంటిమిట్ట కోదండ రామస్వామి ముఖద్వారం వద్ద భజన కళాబృందం వారు కళమ్మ తల్లిని అవమానం చేశారనీ దేవస్థానంలో పనిచేసే ఉద్యోగి భజన కార్యక్రమం జరుగుతుండగా మధ్యలో భజన నిలిపివేస్తూ ఆంప్లి వైర్ తీసుకెళ్లారని గురువారం మధ్యాహ్నం అన్నమయ్య జిల్లా కళామతల్లి భజన కళాబృందం పీఠాధిపతి జయశంకర్ ఆధ్వర్యంలో దాదాపు రెండు గంటల పాటు ఈ విషయంపై అధికారులు సమాధానం చెప్పాలంటూ ధర్నా నిర్వహించారు ఈ విషయంపై పోలీసులు కూడా అక్కడికి రావడం వారికి సర్ది చెప్పడం జరిగింది దీంతో అక్కడ కళాకారులు ధర్నా విరమింప చేయకపోవడంతో దేవస్థానం కార్యనిర్వహణ అధికారులు ఫోన్ ద్వారా మాట్లాడి మీ సమస్య పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమింప చేశారు వివరాలు ఇలా ఉన్నాయి దేవస్థానంలో బుధవారం నెల్లూరు జిల్లాకు చెందిన దాదాపు 3 మంది దాకా శ్రీరాముని సంకీర్తనలు పాడుతూ భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా మధ్యాహ్నం తర్వాత 12 గంటల వరకు 30 నిమిషాలకు టీటీడీకి సంబంధించిన ఓ వ్యక్తి కళాకారులపై దౌర్జన్యం చేసి ఇక్కడ స్వామివారి సంకీర్తనలు పడకూడదని టీటీడీ సూపర్వైజర్ ఆదేశాలు ఇచ్చారని వారి ఆదేశాల మేరకు మీకు సంబంధించిన ఆంప్లీ ఫైర్లను తీసుకెళ్తున్నానని దేవాలయంలో సౌండ్ సిస్టం నిషేధించామని మీరు కడపకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకోవాలని హుకుం జారీ చేశారు ఈ విషయంపై కళ కారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాంబశివ అన్నమయ్య పిల్ల పీఠాధిపతి విజయ శంకర్ స్వామికి విన్నవించడంతో ఆయన గురువారం కళాకారులతో ధర్నా చేయడం తమ డిమాండ్లను అధికారులకు విన్నవించడం అనంతరం ధర్నా విరమణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భజన కళాబృందం పాల్గొన్నారు

# హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష ఆర్థిక సహాయం మాట నిలబెట్టుకున్న గౌరవ ముఖ్యమంత్రి వర్యులుశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

**హైదరాబాదు నుండి హజ్ యాత్రను పూర్తి చేసుకొచ్చిన 72 మందికి 72 లక్షలు మంజూరు చేసిన తెలుగుదేశం ప్రభుత్వం**

**గాజుల ఖాదర్ బాషాతెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**

**రాయచోటి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ నుండి వచ్చినహజ్ యాత్రికులకు ఇచ్చిన మాట ప్రకారంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు 72 మందికి 72 లక్షలు మంజూరు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ హజ్ యాత్ర కొరకు 2025 వ సంవత్సరంలో 72 మంది విజయవాడ ఎంబర్కేషన్ కేంద్రాన్ని మొదట ప్రాధాన్యతగా ఎన్నుకున్నారు యాత్రికులు తక్కువగా ఉండడంతో విజయవాడ నుండి విమాన సర్వీసు రద్దు చేయడం జరిగింది అందువల్ల వారంతా హైదరాబాద్ నుండి వెళ్లి యాత్రను పూర్తి చేసుకుని వచ్చారు వారందరికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గా ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం మంజూరు చేసిందని గాజుల ఖాదర్ బాషా తెలిపారు 2026 వ సంవత్సరంలో హజ్ యాత్రకు వెళ్ళేవారు విజయవాడ నుండి వెళ్తే వారందరికీ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తారని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు .ముస్లింల గురించి ఆలోచించే ఏకైక నాయకుడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారని గతంలో ఉన్న ఏ ముఖ్యమంత్రి కూడా ముస్లింల అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించిన దాఖలాలు లేవు అని తెలిపారు గత వైసిపి ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నిర్వీర్యం చేస్తే చంద్రబాబు నాయుడు గారు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎంతోమందికి రుణ సౌకర్యాలు కల్పించి. వారికి సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవడం జరిగిందని తెలిపారు ఇమామ్ మోసంలకు వేతనాలు మరియు విదేశీ విద్య కింద బాగా చదువుకొనే విద్యార్థులకు స్కాలర్షిప్ప మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి



దక్కుతుందని తెలిపారు

# రాయచోటిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పై అవగాహన ర్యాలీ

**రాయచోటి, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** రాయచోటి పురపాలక సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా పర్యాటక శాఖ, తదితర శాఖల ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటి లోని డైట్ కళాశాల నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమం నోడల్ అధికారి నాగభూషణం మాట్లాడుతూ భారతదేశానికి 1947, ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిందని, మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి ఎంతోమంది త్యాగ ఫలితమే మన దేశానికి స్వాతంత్రం అన్నారు. వారి యొక్క కృషి, స్వాతంత్రం యొక్క విలువలను స్మరించుకునేందుకు ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు వారి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## గండేపల్లి మండల తెలుగు రైతు అధ్యక్షుడిగా చిట్యాల అప్పారావు



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం నీలాద్రిరావు పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిట్యాల అప్పారావును మండల తెలుగు రైతు అధ్యక్షుడిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు నియమించారుఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ రైతు బాంధవుడు, అపర భగీరధుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మండల రైతు అధ్యక్షుడిగా నన్ను నియ మించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మండలంలో రైతులకు ఏ సమస్యలు లేకుండా ప్రభుత్వం,పార్టీకి అనుసంధానంగా పనిచేస్తూ రైతు సహాయ కేంద్రాల నుండి రైతులకు అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావుతో కలిసి టిడిపిని మరింత బలోపేతం చేసేందుకు కష్టపడి పనిచేస్తామని తెలియజేశారు. అప్పారావుకు కందుల జమ్మి, చిట్యాల బాబ్జి,తంగేళ్ల అప్పారావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోకవరం మండల తెలుగు యువత అధ్యక్షుడిగా పల్లేల సత్యనారాయణ (బాబి)



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట, తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పల్లెల సత్యనారాయణ (బాబి) ను గోకవరం మండల తెలుగు యువత అధ్యక్షుడిగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియమించారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ గోకవరం తెలుగు యువత మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే నెహ్రూకి, జిల్లా టిడిపి అధ్యక్షుడు నవీన్ కి కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు పిల్లా చంటిబాబుతో కలిసి మండలంలో టిడిపిని మరింత బలోపేతం చేసి యువతకు తెలుగుదేశం పార్టీలో మంచి అవకాశాలు కల్పిస్తూ నూతన ఉత్సాహంతో అటు ప్రభుత్వానికి ఇటు పార్టీకి వారదులుగా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీ లోకి యువత వచ్చి పని చేసే విధంగా పార్టీని ముందుకు నడిపించి పార్టీ 2029లో మళ్లీ అధికారంలో రావడానికి ఇప్పటినుంచి కష్టపడి పని చేస్తామని అన్నారు. యువత అధ్యక్షుడిగా నియమితులైన బాబీకి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు.


## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం.




**పోడూరు, ఆగస్టు 7,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**పాలకొల్లు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరువీధుల రాజరాజేశ్వరి అధ్యక్షతన జాతీయ చేనేత దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా వట్టం గణేశ్వర రావు, ప్రెసిడెంట్ క్లాత్ మర్చంట్, పుచ్చల నాగలింగేశ్వరరావు, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి, దొంతం శెట్టినాగలింగేశ్వ రరావు రిటైర్ టీచర్, బొండపల్లి చంద్రశేఖర్ ఈకార్యక్రమానికి విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులకు చేనేత వస్త్రాల యొక్క గొప్పదనం చేనేత వస్త్రాలు ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు చేనేత వృత్తుల వారి స్థితిగతులు మొదలైన అంశాలను గురించి కూలంకుషంగా వివరించారు. అనంతరం భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం పోటీలలో విజేతలకు సర్టిఫికెట్లు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టీ కృష్ణ, ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ కె భద్రాచలం, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి యామిని , భౌతిక శాస్త్ర అధ్యాపకులు బి రమేష్ కుమార్,జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం రామకృష్ణ ,అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ ఉషారాణి ,తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి, డాక్టర్ వి విజయలక్ష్మి, పి శ్రీనివాసరావు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన దినోత్సవం గోడపత్రాలను విడుదల చేసిన పి పీ యూనిట్ వైద్యులు గుంతకల్లు

**1 నుంచి 19 ఏళ్ల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేయించండి: మున్సిపల్ కమిషనర్**



**గుంతకల్లు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఆగస్టు 12న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పాటించాలని, 1-19 ఏళ్లలోపు బాలబాలికలందరికీ ఆల్బెండ జోల్ మాత్రలు వేయించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ వారి కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నిర్మూల నపై అధికారుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సం దర్భంగా మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ మాట్లాడుతూ స్కూలు పిల్లలు,కాలేజీ విద్యార్థులకు నులిపురుగుల నివారణపై అవశ్యకతను వివరించి అల్బెండజోల్ మాత్రలు వేయించాలని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ మాత్రలు అందించాలని సూచించారు. పిపీ యూనిట్ వైద్యులు మాట్లాడుతూ .. ఆల్బెండజోల్ 400 మిల్లిగ్రాముల మాత్రను భోజనం తరువాత విద్యార్థు లకు ఇవ్వాలని,1-2 సంవత్స రాల పిల్లలకు సగం టాబ్లెట్ను పొడి చేసి నీటిలో వేసి తాగించాలని సూచించారు. 3-9 సం వత్సరాల పిల్లలు నమిలి చప్పరించి తీసుకోవా లని,తీసుకునే ముందు టాబ్లెట్ కాల పరిమితి చూసుకోవా లని, ఏదైనా సమస్యలు ఉంటే సమీపంలోని ఆసుప త్రులకు తీసుకెళ్లాలని సూచించారు. 12న మాత్రలు తీసుకొని వారు 20వ తేదీన తప్పక తీసుకోవా లని సూచించారు. అనంతరం ఆల్బెండజోల్ మాత్రల ప్రయోజనాలపై ముద్రించిన గోడపత్రాలను మున్సిపల్ కమిషనర్ మరియు పీ పి యూనిట్ వైద్యులు డాక్టర్ గంగాధర్,డాక్టర్ అరుణ,డాక్టర్ హరిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాబోధకుడు వేణుగోపాల్, హెల్త్ సూపర్వైజర్ పద్మలత ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డ మానసిక శారీరక ఎదుగుదలకు తల్లిపాలే శ్రేయస్కరం.

## జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఘనంగా జిల్లా స్థాయి ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం.

**రాయచోటి, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** పుట్టిన బిడ్డ మానసిక శారీరక ఎదుగుదలకు తల్లిపాలే శ్రేయస్కరమని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గురువారం రాయచోటి కలెక్టర్ లోని పిజి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కార్యక్రమం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముందుగా తల్లి పాలు ప్రాముఖ్యత గురించి ఏ విధమైన అవగాహనను కల్పించారని, అలాగే మీరు వివరించే సమయంలో మీరు గుర్తించిన విషయాలను తెలపాలని, ఉద్యోగం చేస్తున్న వారికి ఏ విధంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇలాంటి కార్యక్రమాల ఆవశ్యకతను గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలను అవగాహన కల్పించేందుకు ముందుగా మీరు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో అడగడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా తల్లిపాల వలన కలిగే లాభాలను ఇతర పాల వలన కలిగే లాభాల వ్యత్యాసాలను చూపుతూ వారికి అవగాహన కల్పించాలని అలాంటి డేటా మీ దగ్గర ఉంచుకొని వారికి తెలియజేయాలని అన్నారు.ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రు పాలు తన బిడ్డకు తాగించాలని, దీనివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎటువంటి అంటూ వ్యాధులు రాకుండా తోడ్పడు తాయన్నారు. బిడ్డ అన్ని దశల్లోనూ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని, బిడ్డ మానసికంగా ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో తోడ్పడతాయని తల్లిపాలుకు మించిన శక్తి, ఆహారం ఎందులోనూ ఉండదని తెలియజేశారు. అంతేకాక పుట్టినది మొదలు ఆరు నెలలు పాటు కేవలం తల్లిపాలే తాగించాలని, ఆరు నెలల తర్వాత రెండు సంవత్సరాలు తల్లిపాలుతోపాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని, దీనివల్ల బిడ్డ మరియు తల్లి యొక్క ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ్యంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్స్, హెల్త్ సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ అంగన్వాడి ఆయాలు, ప్రతి గర్భిణీ స్త్రీ కి, ప్రసవించిన ప్రతి తల్లికి, వారి ఇంటి నందు కుటుంబసభ్యులకు తల్లి పాలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు.ప్రపంచ తల్లిపాల



వారోత్సవాల లో భాగంగా వారం రోజులపాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా తరచుగా తల్లిపాల ఆవశ్యకతను తెలియజేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జి ఎస్ డబ్ల్యూ లక్ష్మీపతి, ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ కోటేశ్వరి తల్లి పాలు ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం చివర్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ వారిచే "తల్లి ముర్రు పాలు బిడ్డకు మొదటి టీకా" పోస్టర్స్ ను జాయింట్ కలెక్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హైమావతి, జి ఎస్ డబ్ల్యూ లక్ష్మీపతి, ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ కోటేశ్వరి, సిడి పి ఓ లు, సూపర్వైజర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# దాసరి సీత బాబు కు నివాళులర్పించిన తుమ్మలపల్లి...

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** తూర్పుగోదావరి జిల్లా గోకవరం గోకవరం గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది దాసరి సీతబాబు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం గోకవరం గ్రామంలోని సీత బాబు స్వగృహం నందు ఏర్పాటుచేసిన పెద్ద కార్యం కార్యక్రమం లో జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని,ఆయన చిత్రపటానికి పూల మాలలు సమర్పించి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకవరం మండల పరిసర ప్రాంతాలలో న్యాయపరంగా ఎంతోమంది పేదలకు అండగా నిలుస్తూ న్యాయస్థానంలో న్యాయం జరిగేలా చూస్తూ, ఎంతోమందికి న్యాయ సలహాలను అందిస్తూ మంచి పేరు ప్రతిష్టలు కలిగిన న్యాయవాదిగా పేరు



పొందిన దాసరి సీత బాబు నేడు నేడు మనతో లేరనే వాస్తవాన్ని నమ్మలేకపోతున్నామని ఆయన అన్నారు. భౌతికంగా ఆయన మన మధ్యలో లేకపోయినప్పటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి సీతబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనపురెడ్డి బాబు,గోకవరం




జనసైనికులు న్యాయవాది గాజింగం రామ లింగేశ్వరరావు, దోసపాటి సుబ్బారావు, చల్లపల్లి ప్రసాద్, మహిపాల పాండురాజు, గంటా తేజ, కోట రాంబాబు, పాఠం శెట్టి రమేష్, మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరరావు, కాయల మణికంఠ తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులను,టీచర్ లను వేధింపులకు గురి చేస్తున్న వీరబల్లి కస్తూరిభా ప్రిన్సిపాల్ సాయి దివ్య ను సస్పెండ్ చేయాలి

### అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** వీరబల్లి మండల పరిధిలో గల ప్రభుత్వ కస్తూరిబా గురుకుల పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులను పాఠశాల నాన్ టీచింగ్ స్టాఫ్ ను మరియు టీచింగ్ స్టాఫ్ ను బెదిరింపులకు గురి చేస్తూ వేధిస్తున్న ప్రిన్సిపల్ సాయి దివ్య ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్ ఎంఈఓ 1 వీరనాగయ్య గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇదే పాఠశాల నందు టీచింగ్ స్టాఫ్ కి, నాట్ టీచింగ్ స్టాఫ్ కి చెందిన వారి వ్యక్తి గత గొడవల వలన ఉద్దేశపూర్వకంగానే ఫుడ్ పాయిజన్ జరగడం జరిగింది.ఆ సమయంలో పదుల సంఖ్యలో విద్యార్థినిలు ఆసుపత్రి పాలు అవడం జరిగింది. ఇలా చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘంగా అనేక అనేకమార్లు అధికారులు దృష్టికి కూడా సమస్యను తీసుకుపోవడం జరిగిందన్నారు.ఇదే పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయురాలుని విధు ల నుంచి తొలగించి వేరే పాఠశాలకి పంపిస్తామని కలెక్టర్ గారు ఇచ్చిన ఉత్తర్వులలో ఉంద అన్నారు. పోనీ ఆమెకి మరోచోట ఎక్కడైనా ఉద్యోగం ఇచ్చారా అంటే అదీ లేదు, సస్పెండ్ చేయలేదు,ఉద్దేశపూర్వకంగానే తెలుగు టీచర్ శంకరమ్మ ఉద్యోగం ఇవ్వకుండా, జీతం లేకుండా చేసి, వారి కుటుంబం రోడ్డున పడే విధంగా, మానసిక వేదనకు గురి చేస్తున్నారనీ అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సమయంలో ఇదే పాఠశాల నందు చదివే విద్యార్థినికి సంబంధించి ప్రిన్సిపల్ నిర్లక్ష్యం కారణంగా హాల్ టికెట్ లో పేరు తప్పుగా రావడం పెద్ద సమస్య కావడం జరిగింది. దీనిపైన విద్యార్థి సంఘంగా డీఈవో గారికి కంప్లైంట్ చేయడం జరిగిందన్నారు. ఎటువంటి ఆర్డర్స్ లేకుండా ఇదే పాఠశాలలో కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్న వారిపై అధికారులు ఏం చర్యలు తీసుకున్నారు ? అపాయింట్మెంట్ ఆర్డర్ లేకుండా ఉద్యోగం ఏ విధంగా నిర్వహిస్తారు ? వారికి ఏ విధంగా ప్రిన్సిపాల్ గారు సహకారం అందిస్తారనీ అన్నారు.ఇలా రకరకాలైనటువంటి సమస్యలతో ఆ పాఠశాలలో పనిచేసే నాట్ టీచింగ్, మరియు టీచింగ్ వారికి అనేక రకాల వ్యక్తిగత మనస్పర్ధల కారణంగా విద్యార్థిని విద్యార్థులు నలిగిపోతూ, మానసికంగా ఇబ్బందులు గురవుతున్నారు. ఆ పాఠశాలలో పనిచేసే కొందరి పై శాఖ పర్యమైన చర్యలు తీసుకుంటే తప్ప ఆ పాఠశాల అభివృద్ధి కావడానికి అవకాశం ఉందన్నారు. ఇదే పాఠశాలలో పనిచేసే కొందరి పై అధికారుల దృష్టికి అనేకమార్లు తీసుకుపోయినప్పటికీ చర్యలు శూన్యం,సమస్యలను సృష్టించే వారిని కాపాడుతూ వస్తున్నది ఎవరు ? ఇన్ని సమస్యలు జరిగినప్పటికీ ఆ పాఠశాల



ప్రిన్సిపల్ గారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అన్నారు. కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తీసుకుని ఆ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా కమిటీగా తెలియ జేస్తున్నామన్నారు.

# విద్యార్థులు చక్కటి ప్రతిభ తో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### పాలకొల్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ టి రాజరాజేశ్వరి.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు 7.** తెలుగు కళాశాల విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు చక్కటి ప్రతిభతో మంచి ఉద్యోగాలలో స్థిరపడి ఉన్నత శిఖరాలు అధిరోహించి ఇటు చదువుకున్న కళాశాలకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పాలకొల్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ టి రాజరాజేశ్వరి అన్నారు. స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాలలో పి జి మొదటి సంవత్సరం విద్యార్థులు, ఎం కామ్ మరియు ఎంఎస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గురువారం కళాశాల ఆవరణలో ఘనంగా వీడ్కోలు సభను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అధ్యక్షత వహించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో 2021 -22 విద్యా సం%××% నకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో అడ్మిషన్లను ప్రవేశపెట్టడం జరిగిందని పీజీ చేసిన విద్యార్థులు మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారని పేద విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ కల్పించడం ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేషన్




విద్యను గ్రామీణ ప్రాంత విద్యార్థులు చక్కగాచదువుకోవటం జరిగిందన్నారు. తదుపరి విద్యార్థినీ విద్యార్థులు వారు నేర్చుకున్నటువంటి విలువలను ఈ కళాశాలలో ఉన్న వసతులను అందరికీ చక్కగా వివరించడం జరిగింది. సభానంతరం విద్యార్థినీ విద్యార్థులచేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ టి.కృష్ణ, ఐక్య సి కోఆర్డినేటర్ కె భద్రాచలం, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి యామిని జువాలజీ మరియు ఆక్వాకల్చర్ విభాగాధిపతి డాక్టర్ ఎం రామకృష్ణ, డాక్టర్ సిహెచ్ ఉషారాణి మరియు ఇతర అధ్యాపకతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థిని గెలిపించాలంటుకొత్తపల్లి గ్రామం లో ముమ్మర ప్రచారం



**సిద్ధవటం ఆగస్టు 7** ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో, రాజంపేట టిడిపి ఇన్చార్జి చమ్మూర్తి శ్రీ జగన్ మోహన్ రాజు నెతృత్వంలో కొత్తపల్లి గ్రామంలో జడ్పిటిసి అభ్యర్థి గెలిపించాలంటూ టిడిపి నేతను విస్తృత ప్రచార నిర్వహించడం జరిగింది ఈ ప్రచారం కార్యక్రమానికి సిద్దవటం మండలానికి చెందిన టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, శివ, శంకర, కరెంటు రమణ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చేనేత రంగానికి ప్రభుత్వం పెద్ద పీట

- నేత కార్మికులకు అండగా నిలిచిన నాయకుడు చంద్రబాబు
- నేత కార్మికులకు ఘన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గురువారం నాడు జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం బాపూజీ కళా మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత రంగంలో భారతదేశానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. నేత కార్మికులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతన్న భరోసా ను 24 వేల నుండి 25 వేలకు పెంచడం నేత మగ్గాలకు ఉచితంగా 200 యూనిట్లు , మర మగ్గాలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుడు ఆశపు భాగేశ్వర రావు (78) శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.డి జనార్దన రావు వీవర్స్ సొసైటీ మేనేజర్ వట్టం శ్రీనివాస రావు , జిల్లా చేనేత అధికారులు ప్రతినిధులు కార్మికులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

కలెక్టర్ ఆదేశాలు

సీజనల్ వ్యాధుల నియంత్రణలో నిర్లక్ష్యం వహించరాదు

వైద్య విభాగాలపై కలెక్టర్ దృష్టి నిర్లక్ష్యంపై శిక్షలు తప్పవు



**బాపట్ల ఆగస్టు 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణ బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ జె.వెంకట మురళి హెచ్చరించారు. గురువారం 11 శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, వర్షాకాలంలో డెంగ్యూ, విషజ్వరాలు వంటి అంటువ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.చెరుకుపల్లి, నగరం, వేటపాలెం మండలాల్లో 8 డెంగ్యూ కేసులు నమోదైనట్లు తెలిపారు. కేసులు పెరగకుండా రాపిడ్ టెస్టులు, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. దోమల నివారణకు ఆయిల్ బాల్స్, గంబూషియా చేపల యూనిట్లను వదిలేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి అధికారులైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## అభివృద్ధి ,సంక్షేమం కూటమి తోనే సాధ్యం

- ప్రతీ ఇంటా వెల్లివిరుస్తున్న సంక్షేమం
- మాజీ సర్పంచ్ దవళ గణపతి రావు





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని మాజీ సర్పంచ్ దవళ గణపతి రావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పొందూరు మండలం కింతలి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని చేపట్టిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా నాయకుడిగా రుజువు చేసుకున్నారన్నారు. దేశంలో నే అత్యున్నత పెన్షన్ విధానాన్ని అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని కొనియాడారు. ప్రతీ గ్రామం ప్రతీ ఒక్క కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే చంద్రబాబు ధ్యేయమని తెలిపారు. చంద్రబాబు సహకారంతో ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కూన రవికుమార్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఐటీడీపి ఇంచార్జ్ కూన శ్రీనివాస గావు , 143 పోలింగ్ బూత్ కో కన్వీనర్ కిల్లి ఉమా సూర శ్రీనివాస రావు , పొన్నాడ నాగేశ్వర రావు , దానేటి భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నల్లేరు విశ్వనాథ రెడ్డిని పరామర్శించిన వైసిపి నేతలు



**బద్వేల్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి న్యూస్)** గత 10 రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు స్థానికంగా చికిత్స పొందినప్పటికీ ఆరోగ్యంలో మెరుగుదల లేకపోవడంతో, ప్రస్తుతం విజయవాడలోని ఆయుష్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు ఆయన్ని పరామర్శించేందుకు పోరుమామిళ్ల మండల వైఎస్సార్సీపీ ప్రముఖులు రాళ్లపల్లి రవికుమార్, తమ్మిశెట్టి రఘురాములు, షేక్. హబీబ్ భాషా, బత్తల.భూతప్ప, ఆరె రమణయ్య , షేక్. నాయబ్ రసూల్ , కొండా. రామకృష్ణారెడ్డి, ముడమాల విష్ణువర్ధన్ రెడ్డి గార్లు హాస్పిటల్కి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పాలకొల్లు లో ఘనంగా జరిగిన రాయల పట్టాభిషేకం వేడుకలు.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్. కొట్టి రామం. ఆగష్టు 7.** తెలుగు జాతి గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసిన సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయల 516 వ పట్టాభిషేకమహోత్సవ వేడుకలు స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ వద్ద శ్రీ కృష్ణదేవరాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రత్నం ఆదర్వంలో గురువారం ఘనంగా జరిపారు. శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి ఆహ్వానితులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు యర్రంశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయల జయంతి,వర్ధంతులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి ప్రతీ ఏటా వారం రోజులపాటు నిర్వహించాలని, కూటమి ప్రభుత్వానికి ప్రజల పక్షాన ఆయన విజ్ఞప్తిచేశారు. రాయల పట్టాభిషేకము 1509 నాటికి విజయనగర సామ్రాజ్యం అస్థిరత్వంగాఉందని, రాయల ముందుచూపుతో.. మహామంత్రి తిమ్మరుసు సలహాలతో... రాజ్యం ను సుస్థిర పరచి ,సామ్రాజ్యం ను విస్తరణ చేశారని,రాయల యొక్క కీర్తి ప్రతిష్టలను కొనియాడారు. రాయల రాజ్యంలో ప్రజలు సుఖసంతోషాలను రోజూ పండుగ గా ఉండేదని అలాంటి రాజ్యం మనకు కావాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు య కె యస్ సి గవర్నర్ పెనుమాక రామ్మోహన్, అధ్యక్షులు కానూరి ప్రభాకర్, మాంటిస్సోరి విద్యాసంస్థలు చైర్మెన్ మద్దాల వాసు, అడబాల సంస్థల అధినేత అడబాల వెంకట రమణ ,వంగా నరసింహరావు మాడభూషి కృష్ణప్రసాద్, జి ఎస్ ఎన్ మూర్తి, ప్రతాప్ రాజు,ఉన్నమట్ల కపర్ది,కటారి నాగేంద్ర, గుండుమోగుల వీరాస్వామి,గంటా శ్రీను,కొల్లి నరసింహ మూర్తి, రాయి సూరిబాబు, చెరుకూరి శ్రీనివాస్,ఇనుకొండ



శేషాద్రి, మండేల రజనీ, మండేల పెద్ద, బోనం మునసబు, చెవాకుల నరేష్ బాబు, మండేల పణి యాతం రమేష్ పినిశెట్టిశ్రీనివాస్, కలిదిండి వెంకట పతి వర్మ, గంధము యేసు యర్రంశెట్టి బుజ్జీ,దొడ్డా ఏడుకొండలు, నల్లమోతు ప్రసాద్, రావి చార్వాక్, కర్రా నరసింహరావు, సిరిగినీడి నాగార్జున, ఎడ్ల మురళి, బెల్లంకొండ నరసింహరావు,దేవరపు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్దులకు కుట్టు మిస్షన్లు పంపిణీ.

**పాలకొల్లు.ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 7.** స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల లో ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి అధ్యక్షతన మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు కుట్టు మిషన్లను డబ్ల్యూ. ఎఫ్.ఎఫ్.ఐ నర్సాపురం వారి సహకారంతో అందచేశారు. .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా టి రాజరాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు నైపుణ్యాలతో కూడిన మూడు నెలల టైలరింగ్ విద్యను అభ్యసించడం వలన కాలేజీ ఫీజులు, పరీక్ష ఫీజుల కోసం తల్లిదండ్రుల మీద ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడి తాము నేర్చుకున్న టైలరింగ్ ద్వారా తనతో పాటు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. 18 మంది విద్యార్థినులు శిక్షణను పూర్తి చేసుకున్న వారిలో 11 మంది విద్యార్థినులకు కుట్టుమిషన్లు అందజేశారు. త్వరలో ఎంబ్రాయిడరీ శిక్షణను ప్రారంభిస్తామని తెలిపారు..కుట్టు మిషన్ అందుకున్న విద్యార్థిని ఎం.నవ్య మాట్లాడుతూ ప్రిన్సిపాల్ మాకు చదువుతోపాటు టైలరింగ్ శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి పూర్తి చేసిన వారికి కుట్టు మిషన్లను అందించటం వలన మా స్వయం ఉపాధికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడిందన్నారు. ప్రిన్సిపాల్ కి,అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. మరొక విద్యార్థిని పి. మేఘన మాట్లాడుతూ ప్రిన్సిపాల్ ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణా తరగతుల ద్వారా శిక్షణ పొందటం వలన నా డ్రెస్ లను నేను కుట్టుకోవడానికి సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి. కృష్ణ, ఐ.క్యు. ఎ సి



కోఆర్డినేటర్ కె.భద్రాచలం, క్రమశిక్షణా కమిటీ కన్వీనర్ డా బూసి వెంకట స్వామి, స్టూడెంట్ కౌన్సిల్ కన్వీనర్ ఎం. రామకృష్ణ, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ బి. కే. వి. రామలక్ష్మి,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు అన్ని రకాల శ్రేయస్కరం:పి పి యూనిట్ వైద్యులు

**గుంతకల్లు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** శిశువుకు తల్లిపాలే అన్ని విధాల శ్రేయస్కరమని గుంతకల్లు పి పి యూనిట్ వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ,డాక్టర్ హరిత బాలింతలకు గర్భవతులకు తెలిపారు. ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా గురువారం డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ,డాక్టర్ హరిత ఆధ్వర్యంలో మున్సి పాలిటి పరిధిలో భారీ స్థాయిలో ర్యాలీ ర్యాలీ నిర్వహించారు.వైద్య లు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకి అమృతం లాంటివని, తల్లిపాలు ప్రోత్సహించడం వ్యక్తిగతం కాదని,తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం సామాజిక బాధ్యతని గుర్తు చేశారు.తల్లిపాలతో బిడ్డకు ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయని, మాతా శిశు మరణాలు అరికట్టవచ్చని తెలిపారు.ముఖ్యంగా తల్లికి రొమ్ము, అండాశయాల క్యాన్సర్ల నుంచి రక్షణ కల్పిస్తాయని సూచించారు. ప్రసవం అయిన ఒక గంటలోనే తల్లిపాలు పట్టాలని,మొదట గా స్రవించే పాలను ముర్రు పాలంటారని, ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉండడమే కాకుండా,బిడ్డకు మొదటి టీకా లాంటిదని వివరించారు.ముర్రు పాలలో కొలెస్ట్రామ్ అనే పదార్థం అధిక వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉండటమే కాకుండా బిడ్డ ఎటువంటి అతిసారా, శ్వాసకోశ,జీర్ణకోశ తదితర వ్యాధులకు గురికారని తెలిపారు. తల్లిపాల వల్ల తల్లి బిడ్డ అనుబంధం బలపడు తుందని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అనంతపురం సర్వ జన ఆసుపత్రిలో మదర్స్ మిల్క్ బ్యాంక్ అందుబాటులో ఉందని, తల్లి పాల ఉత్పత్తి లో సమస్య ఉన్న బాలింతలు అందరూ దీన్ని సద్వినియొగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకులు




వేణుగోపాల్, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# పులివెందులలో వైఎస్ఆర్సిపి నాయకులు మీద చేసిన దాడులను ఖండించిన దేవసాని ఆదిత్య రెడ్డి

**గోపవరం ఆగస్టు 7( ప్రజా జ్యోతి న్యూస్)** ఈరోజు పోరుమామిళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బద్వేలు నియోజకవర్గం యువ నాయకులు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి మాట్లాడుతూఈనెల 12 న పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో టీడీపీ మనుషులు వైయస్సార్సీపీ నాయకుల మీద దాడులకు తెగబడ్డారు. రాష్ట్రంలో పదుల సంఖ్యలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు ఖాళీగా ఉన్నా వాటికి ఎన్నికలు నిర్వహించకుండా కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడమే ధ్యేయంగా చంద్రబాబు ఏరికోరి కడప జిల్లాలో రెండు జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ ఇచ్చారు. చుట్టుపక్కల జిల్లాలకు చెందిన టీడీపీ మనుషులు పులివెందులలో మోహరించి అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా దాడులకు తెగబడుతున్నారు. పులివెందులలో గెలిచామని ప్రచారం చేసుకోవడానికి చంద్రబాబు అనుక్షణం అలజడి సృష్టిస్తున్నారు. వైయస్ఆర్‌సీపీ నాయకులను 30 కార్లతో వెంబడించి కర్రలు, కత్తులతో దాడి చేశారు. వైయస్సార్సీపీకి చెందిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైయస్సార్సీపీ మండల నాయకుడు వేల్పుల రాముల మీద దాడులకు తెగబడ్డారు. ప్రచారం ముగించుకుని కారులో వస్తున్న మా నాయకులను టీడీపీ వ్యక్తులు కార్లతో ముందూ వెనుకా దిగ్బంధించారు. దాదాపు 30 కార్లతో మా నాయకుల కారును వెంబడించి ధ్వంసం చేసి, వారిని కారు నుంచి బయటకు లాగి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రాముల మీద కత్తులు, కర్రలతో దాడులు చేసి తీవ్రంగా గాయపరిచారు. పథకం ప్రకారం ఈ దాడి జరుగుతోందని అర కిలో మీటర్ దూరంలో ఉన్న పోలీసులకు ముందే తెలుసు. కానీ వారు అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. తల పగిలి ప్రాణాపాయస్థితిలో ఉన్న వేల్పుల రాము, గాయాలపాలైన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లను ఆస్పత్రికి తరలించడానికి మాత్రం వచ్చారు. మేమే ఆస్పత్రిలో చేర్చామని చెప్పుకుంటున్న పోలీసులను నేను సూటిగా



ప్రశ్నిస్తున్నా... ఎన్నికలను టీడీపీ నాయకులు ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో పోలీసులకు తెలియదా? మా నాయకుల మీద దాడులకు తెగబడతారని, ప్రచారానికి వచ్చిన వైయస్సార్సీపీ నాయకులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులది కాదా? ఊరూరా షాడో పార్టీలు పెట్టలేదా? వారు ఏం చేస్తున్నారు. అని ఆయన ప్రశ్నించారు.

# మంజూరైన 11. కోట్లు రూపాయ నిధులతోగిరిజన గ్రామాలకు రహదారి నిర్మాణాలు చేపట్టాలని బిజెపి. సిపిఎం పార్టీల నాయకులు.

గిరిజనులు మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా.

అనంతగిరి మండలం ఆగస్టు 7. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరిగ్రామపంచాయతీ పరిధి మాలింగ వలస. పాతకోట. అనంతగిరి రేగం. నందిగుమ్మి. మద్దిగరువు. తేనెపుట్టు. తలారిపాడు. తదితర గ్రామాలకు తారు రోడ్డు రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతూ సి.పి.ఎం పార్టీ నాయకుడు నాగులు. మండల బిజెపి నాయకుడు సింహాద్రి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద గిరిజన గ్రామాల ప్రజలతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టి గిరిజన గ్రామాలకు పనులు ప్రారంభించి రహదారి నిర్మాణం చేపట్టాలని. సకాలంలో పనులు పూర్తి చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల బి.జె.పి నాయకుడు సింహాద్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇదే గ్రామాలకు రహదారి నిర్మించాలని సుమారు నాలుగు. ఐదు కోట్ల రూపాయలు మంజూరు అయితే తూతు మంత్రంగా రహదారి నిర్మాణం చేపట్టి అప్పటి ఇంజనీరింగ్ అధికారులు. కాంట్రాక్టర్ కుమ్మక్కై నిధులు స్వాహా చేశారని. అప్పటినుండి రహదారి నిర్మాణపు పనులు నిలిచిపోయాయని నాయకుడు గుర్తు చేశారు. ఈ గ్రామాలకు తారు రోడ్డు నిర్మాణం కొరకు 11.కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వంమంజూరు చేసిందని అన్నారు. ధర్నా కార్యక్రమం గిరిజనలు చేయడం వలన పనులు ప్రారంభిస్తామని సంబంధిత అధికారులు చెప్పడం ఆశ్చర్యంగాఉందని. తారు రోడ్డు రహదారి ఎప్పుడో పూర్తికావాల్సిందని నేటికీ కార్యరూపం దాచకపోవడం



విచారకమని నాయకుడు సింహాద్రి ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా కార్యక్రమానికి సి.పి.ఎం పార్టీ మండల నాయకులు దేవన్న. మోసియా. జడ్పిటిసి గంగరాజు తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు. నిర్మాణం చేపట్టాలని

## సరివేగంగా సాగుతున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు



**తాళ్లపూడి, ఆగస్టు7, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వర పురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో జలజీవ న్ మిషన్ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులు దగ్గరుండి పర్యవేక్షించడం జరుగుతుం దని ఆర్ డబ్ల్యు ఎస్. ఏ ఈ సూర్జహన్ అన్నారు. కాంట్రాక్టర్ డి. వి. వి. సత్యనారాయణ మాట్లాడుతూట్యాంకునిర్మాణానికి నాణ్యమైన మెటీరియల్ ను ఉపయోగిస్తున్నామన్నారు. 45 రోజుల్లో ట్యాంకులు పూర్తి నిర్మాణం జరుపుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. అంచనా విలువ 34 లక్షల 61 వేల రూపాయలతో 40 వేల లీటర్ల ట్యాంక్ కెపాసిటీ అనితెలిపారు


## కలసపాడు మండలం గంగాయ పల్లె దారుణం

**కలసపాడు ప్రజా జ్యోతి( ఆగస్టు 7)** కడప జిల్లా కలసపాడు మండలం లో అమానుష ఘటన చోటు చేసుకుంది. నాలుగేళ్ల చిన్నారిపై 16 సంవత్సరాల బాలుడు అత్యాచారం చేశాడు. బయట ఆడుకుంటున్న తన కూతురిని బైక్ పై తీసుకువెళ్లి అత్యాచారం చేశారని చిన్నారి తండ్రి తెలిపాడు. తన చిన్నారి చావు నుంచి బయటపడిందని తండ్రి తెలిపాడు. ఇంతటి ఘాతుకానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరాడు. చికిత్స కోసం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేశారు.



## ప్రభుత్వ వైద్య అధికారిగా డాక్టర్ కిరణ్


**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిగా డాక్టర్ కిరణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో వైద్య అధికారిగా ఉన్న డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లారు. దీంతో కౌతాళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కిరణ్ ను తుగ్గలికి ఇన్చార్జి వైద్యాధికారిగా ప్రభుత్వం నియమించడంతో డాక్టర్ కిరణ్ తుగ్గలి వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనే పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు కూడా వైద్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా హాస్పిటల్ కి వచ్చి వైద్య సేవలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సరస్వతి, సూపర్వైజర్ నాగమ్మ ,స్టాఫ్ నర్స్ రామ్ లక్ష్మి ,ఫార్మసిస్ట్ రమేష్, ల్యాబ్ టెక్నీషియం మౌలాలి, సిబ్బంది రాజు, రాజేశ్వరి ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## మూడు పువ్వులు ఆరుకాయలుగా అక్రమ రేషన్ వ్యాపారం.

**అధికారుల కనుసన్నలోనే రేషన్ మాఫియా.**

**కంచికచర్ల ఆగస్ట్ 07 (ప్రజాజ్యోతి)** కంచికచర్ల, వీరులపాడు మండలంలో అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉందని స్థానికులు ఆరోపించారు. రేషన్ డిపోల వద్ద నుంచి పలువురు అక్రమ వ్యాపారులు రేషన్ బియ్యం తరలిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వీరులపాడు మండలంలోని రెండు గ్రామాల నుండి వయా నూజివీడు మీదుగా ఏలూరు అక్రమ రేషన్ బియ్యం తరలి వెళుతుందని స్థానికులు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో అక్రమ రేషన్ పై ఉక్కు పాదం మోపిన అధికారులు నాయకులు ఈరోజు కూటమి నాయకుల అడ్డం పెట్టుకుని అక్రమ రేషన్ వ్యాపారం జోరుగా కొనసాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ సీసీ కెమెరాలు అక్రమ రేషన్ బియ్యం కు సంబంధించి ద్విచక్ర వాహనాలపై తరలిస్తున్న బస్తాలు కనిపిస్తున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న లోగోట్టు పెరుమాళ్ళకి ఎరుక అనే ఆరోపణ సైతం వినిపిస్తున్నాయి. సివిల్ సప్లై అధికారులు సైతం అక్రమ రేషన్ వ్యాపారం కట్టడి చేయటంలో విఫలమయ్యారని ఆరోపణ సైతం వెలివెత్తుతున్నాయి. ప్రజల వద్ద నుంచి పది రూపాయలకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి 35 రూపాయలకు రేషన్ బియ్యం అమ్ముకొని లక్షల నుంచి కోట్లు గడిస్తున్న అక్రమ రేషన్ వ్యాపారుల ఆట కట్టించాలని స్థానిక ప్రజలు కోరారు.



## కాలేజ్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పిడి

**.సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయమని ఎంపీడీవో కి ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే**

**తాళ్లపూడి, ఆగస్టు 7,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వర పురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిం చిన కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వ రరావు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ మంత్రి నారా. లోకేష్ ఆదేశాల మేరకు కాలేజీలు మరియు ఆసుపత్రు లు పరిశీలించడం జరుగుతుం దని అన్నారు. వేగేశ్వరపురం కాలేజీ ఆవరణ లో ఉన్న కొన్ని బిల్డింగులుబాగాపాతపడ్డాయని అన్నారు. వర్షాకాలంలో స్లాబు పై నుండి నీరు కారడం గమనించామని వాటికి తాత్కా లిక మరమత్తులు చేయాలని అధికారులు ఆదేశించారు. అంతేకాకుండా విద్యార్థులకు సరిపడగా ఫ్యాన్లు కూడా లేవని గత వైకాపా ప్రభు త్వంలో స్కూల్ నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. వేగేశ్వరపురం గ్రామ నాయకుల సహకారంతో కాలేజీ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా కాలేజీ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడం కారణంగా చెత్తను తొలగించాలని గ్రామ పంచా యతీ సిబ్బందిని హెచ్చరిం చారు. అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఆయనకు సచివాలయ సిబ్బంది ఎవరు కానరాకపోవడంతో ఆరా తీశారు. సచివాలయానికి సంబంధిం చిన గుమస్తా తప్పా మిగత ఇబ్బంది హాజరు కాకపోవడంతో షోకాజ్ నోటీ సులు జారీ చేయమని ఎంపీడీ వో కు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కైగాల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు నామన.పరమేశ్వ రరావు, కాకర్ల సత్యేంద్ర, సూరపనేని చిన్ని, , అంబటి కృష్ణ, ఎంఈఓలు ,స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్దులకు కుట్టు మిషన్లు పంపిణీ.

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు

**పోదూరు, ఆగస్టు 7,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి అధ్యక్షతన మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గురువారం కుట్టు మిషన్లను డబ్ల్యూ. ఎఫ్.ఎఫ్.ఐ నర్సాపురం వారి సహకారంతో కుట్టిమిషన్లు అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డా టిరాజరాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు నైపుణ్యాలతో కూడిన మూడు నెలల టైలరింగ్ విద్యను అభ్యసించడం వలన కాలేజీ ఫీజులు, పరీక్ష ఫీజుల కోసం తల్లిదండ్రుల మీద ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడి తాము నేర్చుకున్న టైలరింగ్ ద్వారా తనతో పాటు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి ఉపయోగపడుతుంద న్నారు. 18 మంది విద్యార్థినులు శిక్షణను పూర్తి చేసుకున్న వారిలో 11 మంది విద్యార్థినులకు కుట్టుమిషన్లు అందజేశారు. తర్వాత



వారం రోజుల్లో ఎంబ్రాయిడరీని కూడా ప్రారంభిస్తామని తెలియజేసారు. కుట్టు మిషన్ అందుకున్న విద్యార్థిని ఎం.నవ్య మాట్లాడుతూ ప్రిన్సిపాల్ మాకు చదువుతోపాటు టైలరింగ్ శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి పూర్తి చేసిన వారికి కుట్టు మిషన్లను డబ్ల్యు. ఎఫ్. ఎఫ్ ఐ సహకారంతో అందించి మా కాళ్ళపై నిలబడి స్వయంగా బతకడానికి మరియు ఇతరులకు సహాయపడటానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడిందన్నారు. ప్రిన్సిపాల్ కి, అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు . మరొక విద్యార్థిని పి. మేఘన మాట్లాడుతూ



ప్రిన్సిపాల్ ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణా తరగతుల ద్వారా నేను జాకెట్,పంజాబీ డ్రెస్, గౌను, స్కర్ట్, వంటి కటింగ్ నేర్చుకొని నా డ్రెస్ లను నేను కుట్టుకోవడానికి సహాయపడింది అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి. కృష్ణ, ఐ.క్యు. ఎ సి కోఆర్డినేటర్ కె.భద్రాచలం, క్రమశిక్షణా కమిటీ కన్వీనర్ డా బూసి వెంకట స్వామి, స్టూడెంట్ కౌన్సిల్ కన్వీనర్ ఎం. రామకృష్ణ, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ బి. కే. వి. రామలక్ష్మి,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## చిగుర్లగుట్ట తాండ గ్రామమునకు చెందిన బనావత్ సుబ్బా నాయక్ ప్రమాదవశాత్తు మృతి.



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిగుర్లగుట్ట తాండ గ్రామమునకు చెందిన బనావత్ సుబ్బా నాయక్ రమవత్ సుబ్బా నాయక్ అను వ్యక్తి బుధవారం అదే గ్రామములో శివ నాయక్ పొలములో వుడ్ కట్టర్ మిషన్ ద్వారా మల్బరి చెట్లను కోస్తూ ఉండగా చేతిలో ఉన్న ఉడ్ కట్టర్ మిషన్ ప్రమాదవశాత్తు జారీ సుబ్బా నాయక్ కుడి కాలుకి తగలడముతో అతని మోకాలి కింద భాగం అంతా తెగి రక్త గాయం అవ్వడముతో అతనిని కర్నూల్ లోని ప్రైవేట్ ఆసుపత్రి లో చూపించి మెరుగైన వైద్యం కొరకు కర్నూల్ పెద్ద ఆసుపత్రి లో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ తనకు కలిగిన గాయ నుండి కోలుకోనలేక బుధవారం రాత్రి చనిపోయాడు అని తన కొడుకు కిరణ్ నాయక్ ఫిర్యాదు మేరకు జొన్నగిరి పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడమైనది.

# గర్భవతి షమీం భాను ఆత్మహత్యకు కారకులైన వీఆర్ఓ మహమ్మద్ వలిని వారి కుటుంబ సభ్యులను వెంటనే అరెస్టు చేయాలి







### షమీం భానుకు న్యాయం చేయడంలో అధికారుల నిర్లక్ష్య వలన నిండు గర్భవతి మృతి

**గుంతకల్లు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** గర్భవతి షమీం భాను ఆత్మహత్యకు కారకులైన విఆర్ఓ మహమ్మద్ వలిని వారి కుటుంబ సభ్యులను వెంటనే అరెస్టు చేయాలని, షమీం భానుకు న్యాయం చేయడంలో అధికారుల నిర్లక్ష్య వలన నిండు గర్భవతి మృతి చెందిందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో గుత్తి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ మెయిన్ గేట్ దగ్గర ధర్నాను నిర్వహించ డం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణానికి చెందిన షేక్ షమీంబానును గుంతకల్లు ప్రభుత్వ తాహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వో గా పని చేస్తున్న మహమ్మద్ వలి ప్రేమ పేరుతో నమ్మించి పెళ్లి చేసుకొని ఫేక్ సర్టిఫికెట్లను సృష్టించి ఏడు నెలల గర్భవతి ని చేసి తర్వాత సంసారం చేయకుండా మానసికంగా శారీరకంగా హింసించుచు ఆమె బంగారము,స్కూటీని తన అవసరాలకు అమ్ముకొని మోసం చేయడం జరిగినది. సంసారం చేయమని కోరుతు న్నందుకు ఆమెను బెదిరించు చు,భయపెడుతూ నీకు నాకు ఏమి సంబంధం లేదని నీకు పుట్టబోయే బిడ్డ నాకు సంబంధం లేదని,నాకు ఫోన్లు చెయ్యొద్దు,నాతో మాట్లాడడా నికి ప్రయత్నించవద్దని నీవు ఏం చేసుకుని చచ్చిన నాకు సంబంధం లేదని హెచ్చరిస్తూ భయపెట్టినందుకు ఆమె తీవ్రంగా ఆందోళన చెందడంతో బుధవారం రోజున విష గుళికలను సేవించడం తో ఆమెను వారి కుటుంబ సభ్యులు అంబులెన్స్ లో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళుతుం టే మార్గమధ్యంలో గుత్తి దగ్గర లో ఆమెకు పల్స్ పడిపోవడం తో గుత్తి ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకొని వెళ్లి డాక్టర్లతో చెకప్ చేయిస్తే మరణించిందని తెలపడం జరిగినది. పై విషయాల మీద తనకు న్యాయం చేయాలని రెండు నెలల నుండి ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతు న్న తనకు న్యాయం జరగడం లేదని తీవ్ర మనస్తాపం చెందినది. తాను మరణించడా నికి ముందు సెల్ఫీ వీడియో, సూసైడ్ నోట్ ద్వారా తన మరణానికి వీఆర్వో మహ్మద్ వలి,అతని భార్య,అతని బావమరుదులు,వారి భార్యలు ఈ 6 మంది వలనే తాను మరణిస్తున్నానని స్పష్టంగా వీడియో ద్వారా తెలపడం జరిగినది. ఇప్పటికైె నా షేక్ సెమీ%శీ% భాను మృతికి కారకులైన వీఆర్వో మహమ్మద్ వలిని,అతని భార్య,వారి భావమర్దులను,వారి భార్యల ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి,ఈ సంఘటన మీద సమగ్ర విచారణ జరపాలి,ప్రభుత్వం వెంటనే విఆర్ఓ మహమ్మద్ వలిని సస్పెండ్ చేయాలి, ప్రభుత్వం షేక్ షమీం భాను కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాము, ప్రభుత్వం పై డిమాండ్లను నెరవేర్చకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్,సత్తార్,రామాంజనేయులు,ఐఎఫ్టియు కమిటీ సభ్యులు రామ్ దాస్,రఘు సురేంద్ర నారాయణ రామకృష్ణ విశ్వనాథ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు చెల్లించండి అర్చకులు ఆవేదన వార్తకు స్పందించిన అధికారులు



**తాళ్లపూడి,ఆగస్టు7, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్ళపూడి మండలం ప్రక్కి లంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవ స్థానంలో గత 25 సంవ త్సర ముల నుండి పూజలు నిర్వహి స్తున్నానని కొద్ది కాలంగా జీతా లు అందడం లేదని, అదేవిధం గా వేగేశ్వ రపురం శివాలయం లో అదే పరిస్థితి ఉందని పలు వురు పూజారులు లు గతంలో ఈవో. గా చేసిన సోమాల శివ పై ఆరోపణలు చేశారు. నేప థ్యం లో తాళ్లపూడి ప్రజాజ్యోతి న్యూస్ లో ప్రచురించిన సంగ తి పాఠకులకు తెలిసిన విష యమే గురువారం తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం మరి యు ప్రక్కిలంకశివాలయాలకు, ఎండోమెంట్ అధికారులు వచ్చారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ డి. నరసింహారావు (బాలు) మాట్లాడుతూ గతంలో ఈ.వో. గా పనిచేసిన సోమాల శివ పై పలువురు పూజారులు ఆరోప ణలు చేశారని వాటిని పరిశీ లించడం జరిగిందని ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తా మనీ, ఈ.వో. శివ తప్పు చేసిన ట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం నూతన ఈవోగా బాధ్యతలు చేపట్టిన నామా. సూర్యప్రకాశరావు రెండు నెలల జీతాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా నూతన ఈ.వో నామా.సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ. వో. గా బాధ్యతలు నిర్వహించిన శివ కి సంబం ధించిన పూర్తి నగదు లావాదే వీలు సరిచేసి రికార్డు ను అప్పగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, అర్చకులు పాల్గొన్నారు

## ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రుల బృందం



లక్కిరెడ్డిపల్లె మండలం టిడిపి ప్రచారి కార్యదర్శి యనమల విశ్వనాథ్ కు

**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** లకిరెడ్డిపల్లి మండలం నందు వేంపల్లి రోడ్ లో కిరాణా షాపుతో మొదలుపెట్టి మంత్రి అనుచరుడిగా గుర్తింపు తెచ్చుకొని సేవ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గొప్ప మనసున్న మహారాజుకు తండ్రీ యనమల విశ్వనాథ్ కొడుకు విష్ణువర్ధన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకేరోజు తండ్రి కొడుకులకు జన్మదిన జరుపుకోవడం విశేషమని కూటమి నాయకులు కోరారు.

# సిపిఐ కర్నూలు జిల్లా 24 వ మహాసభలకు వేలాదిగా తరలి రండి







.. బి గిడ్డయ్య

**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 07 కర్నూలు** రాయలసీమ సమగ్రాభివృద్ధికి 20వేల కోట్లు కేటాయించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలని పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 24 వ జిల్లా మహాసభలకు జిల్లా వ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పిలుపునిచ్చారు గురువారం సీఆర్ భవన్ లోఆయన పాత్రికేయుల సమావేశం “నిర్వహించారు. ఈ సందర్భంగా బి గిడ్డయ్య మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఆగస్టు 9,10,11 తేదీల్లో సీపీఐ కర్నూలు జిల్లా మహాసభలు ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభల సందర్భంగా 9వ తేది 11గంటలకు జిల్లా పరిషత్ నుండి పాతబస్టాండ్ వరకు మహాప్రదర్శన అనంతరం అంబేద్కర్ పాతబస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె రామకృష్ణ గారు రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు గారు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య, డి జగదీష్ , ప్రసంగిస్తారని వారితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, ఆవుల శేఖర్, నక్కి లెనిన్ బాబు పాల్గొంటారని అనంతరం పున్నమి ఫంక్షన్ హాల్ ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభల సందర్భంగా జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, నూతన పరిశ్రమలు తీసుకురావాలని, పంటకాలువలు తీసి సాగునీరు అందించాలని, హంద్రీనివా నుండి 106 చెరువులు నీరు నింపాలని చర్చించి తీర్మాణం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సర్వేలో కర్నూలు జిల్లా వెనుకబాటుకు గురైందని తేలిందని రాబోయో రోజుల్లో ఎడారిగా మారనున్నట్లు తెలుస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించి కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని జిల్లా సమగ్ర అభివృద్ధికి 20వేల కోట్ల నిధుల కేటాయించాలని వేదవతి గుండ్రేవుల ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేసి వలసల నివారించాలని కర్నూల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు పైన చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించడానికి జిల్లా మహాసభలు వేదిక ఆయన తెలిపారు, అనంతరం మహాసభల ఆహ్వాన సంఘం అద్యక్షులు కె జగన్నాధం మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాయలసీమ వెనుకబాటుకు గురైతుందన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా సాగునీటి ప్రాజెక్టులకు ఒక్కరూపాయి కూడా ఖర్చుచేయలేదని చంద్రబాబునాయుడు అధికారంలో లేనప్పుడు రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పి నేడు అదికారంలోకి వచ్చిన తరువాత నిధులు కేటాయించడంలో వివక్ష చూపుతున్నారని విమర్శించారు. మహాసభల్లో జిల్లాలని సమస్యలను చర్చించి తర్మాణం చేసి భవిష్యత్ కార్యచరణ చేపడతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు మనోహర్మాణిక్యం, నగర సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణం కూల్చివేత నుండి వచ్చిన చెత్తను బైపాస్ రోడ్డు లో పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**గోపవరం ఆగస్టు 7( ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ కమిషనర్ నరసింహారెడ్డి కన్స్ట్రక్షన్ నుండి వస్తున్న చెత్తను పోరుమామిళ్ల రోడ్డు బైపాస్ నందు ఈరోజు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపుల పాత బిల్డింగ్ నుంచి వచ్చే చెత్తను ఇక్కడ వెయ్యరాదు. ఒకవేళ ఇంటికి సంబంధించిన చెత్త గాని ఉంటే సీమంకు ఆస్పత్రి దగ్గర నీటి కుంటలో వేయవలెను. అలా కాకుండా మున్సిపాలిటీలో ఎక్కడపడితే అక్కడ కన్స్ట్రక్షన్ కి సంబంధించిన వేస్ట్ ను వేస్తే జరిమానా వేయబడును ట్రిప్పుకు 2000 రూపాయలు జరిమానా విధించబడును. అలా ట్రిప్పును వదిలేటప్పుడు చూసిన వారు మాకు సమాచారం అందిస్తే వెయ్యి రూపాయలు బహుమతిగా ఇవ్వబడును. ఇలా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే పట్టణ పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ లో భాగంగా వేస్ట్ ను పరిశీలన కొరకు పురపాలక సంఘంలో 23 మంది ప్లానింగ్ సెక్రటరీ లతో నీఘ ఉంచడం జరిగింది. అందుకు ప్రతి ఒక్కరు గమనించవలసిందిగా మున్సిపాలిటీ పుర ప్రజలను హెచ్చరిస్తున్నాను.

## రాష్ట్ర అట్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు ఎంపికైన కేజీబీవి విద్యార్థులు





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ఈ నెల 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు బాపట్ల లో జరగబోయే రాష్ట్ర అట్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు పొందూరు మండలం లోలుగు కేజీబీవి విద్యార్థులు ఎంపికయ్యారు . 16 సంవత్సరాల బాల బాలికల కేటగిరి లో డి హాసిని , 18 సంవత్సరాల బాల బాలికల కేటగిరి లో ఎం ద్రాక్ష ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రేజెటి సౌమ్య తెలిపారు. ఈ సందర్భంగా పి.ఈ.టి రూప తో కలసి విద్యార్థులను అభినందించారు. పోటీలలో ఉన్నతంగా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## ఎస్పీకి రాఖీ కట్టిన విద్యార్థినులు

మహిళల రక్షణ పోలీస్ బాధ్యత ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల ఆగస్టు 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్కు రాఖీ పండుగను పురస్కరించుకుని భాష్యం పాఠశాల విద్యార్థినులు రాఖీలు కట్టారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన విద్యార్థులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థినులకు ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహిళల రక్షణ పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత. వారిని కంటికి రెప్పలాగా కాపాడుతాం అని తెలిపారు . మహిళల భద్రత కోసం జిల్లాలో అనేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. శక్తి యాప్ ద్వారా ఎస్ఓఎస్ బటన్ నొక్కితే తక్షణమే పోలీసులు స్పందిస్తారని తెలిపారు. అలాగే, 24,7 అందుబాటులో ఉండే శక్తి వాట్సాప్ నంబర్ 7993485111ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. డిస్ట్రిక్ట్లో ఈవ్ టీజింగ్ నియంత్రణకు 5 శక్తి బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రతి బృందానికి ఎస్ఐ స్థాయి అధికారి ఇన్చార్జిగా ఉంటారని వివరించారు. విద్యార్థులు మౌనం వీడి తమ సమస్యలను ధైర్యంగా వెల్లడించాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని, మంచి స్థాయికి చేరాలన్న ఆకాంక్షను



వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తులందరికీ షరతులు లేకుండా లోన్స్ ఇవ్వాలి నామినల్ రెంట్ తో షాపులు కట్టించాలి










. సి ఐ టీ యు డిమాండ్

**ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు.07** కర్నూలు.రోడ్డు సైడ్ చిన్న వ్యాపారస్తులందరికీ షరతులు లేకుండా లోన్స్ ఇవ్వాలని, నామినల్ రెంట్ తో షాపులు నిర్మించి ఇవ్వాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ,మారేళ్ల విజయ రామాంజనేయులు, సిఐటియు నగర అధ్యక్షులు డి అబ్దుల్ దేశాయ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలోని పాతబస్తీనందుగల గడియారం హాస్పిటల్ ఎదురుగా ఉన్న హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్ నందు జి నరసింహులు అధ్యక్షతన రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై నాయకులు ఎం విజయ రామాంజనేయులు, అబ్దుల్ దేశాయ్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులం పేరుతో, మతం పేరుతో ,ప్రాంతం పేరుతో ,విభజించి, పాలించు అనే బ్రిటిష్ వాడి సూత్రాన్ని అమలు చేస్తా ఉందని, తద్వారా తన కుర్చీని కాపాడుకుంటుందని వారు దుయ్యబట్టారు.ఇంకోవైపు పెట్రోల్, డీజిల్ ,ఒంట గ్యాస్ ధరలను పెంచి పేద ,మధ్యతరగతి ప్రజల నడ్డి విడగొడతా ఉందని వారు కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలతో పాటు కరెంట్ చార్జీలను పెంచడమే కాకుండా స్మార్ట్ మీటర్లు బిగిస్తామని ప్రజలపై యుద్ధానికి సిద్ధమైనట్టు కూటమీ ప్రభుత్వం కనబడతా ఉందని దీన్ని ప్రజలందరికీ వ్యతిరేకించాలని చెప్పాలని అందులో మన చిన్న వ్యాపారస్తులందరూ కూడా ప్రచారం బాగా చేసి స్మార్ట్ మీటర్లను బిగించకుండా దాని వల్ల జరిగే నష్టాలను ప్రజలకు తెలియజేయాలని స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సిఐటియు జాతీయ మహాసభలు డిసెంబర్లో విశాఖపట్నంలో జరగనున్నాయని అంతకంటే ముందే ఆగస్టు చివరి వరకు మన నగర మహాసభలను పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సి ఐ టీ యు నగర మహాసభలకు చిన్న వ్యాపారస్తుల సంఘం బాధ్యతతో విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సిఐటియు నగర నాయకులు ఎస్ ఎం డి షరీఫ్, రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తుల సంఘం నూతన నగర అధ్యక్షులు, ఎస్ ఇక్బాల్ భాష లు మాట్లాడుతూ నగరంలోని చిన్న వ్యాపారస్తులందరూ ప్రజలకు అవసరమైన క్వాలిటీ, క్వాంటిటీ, అతి తక్కువ ధరలకు అవసరమైన సరుకులను ,వస్తువులను, దుస్తులను ,అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలలో భాగంగా చేయాలని వారు పిలుపునిచ్చారు. మనం ప్రభుత్వానికి ఎటువంటి ఉద్యోగాలు గాని లేదా ఇతర సౌకర్యం కల్పించమని అడగకుండా సొంత కాళ్లపై దమ్ము ,ధూళి, కాలుష్యాన్ని సైతం లెక్కచేయకుండా, తమ పొట్టకూటి కోసం ,తమ తల్లిదండ్రులను,భార్య, పిల్లలను పోషించడం కోసం అనునిత్యం ఎండ ,వాన, గాలి, చలి ఏటువంటి వడుదుడుకులను లెక్కచేయకుండా, ఎదుర్కొని తమ పొట్ట నింపుకోవటానికి, తన కుటుంబాన్ని పోషించుకొనుటకు కొనసాగిస్తున్న విషయాన్ని వారు వివరించారు. అటువంటి రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తులందరికీ షెడ్లు నిర్మించి, నామినల్ రెంట్ కు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు నగర గౌరవ అధ్యక్షులుగా డీ అబ్దుల్ దేశాయ్ దగ్గర అధ్యక్షులుగా ఇక్బాల్ బాషా నగర ఉపాధ్యక్షులుగా కే విజయ రాజు భాషా ఆధార్ భాష ప్రభుదాస్ లను అలాగే నగర ప్రధాన కార్యదర్శిగా శివ ప్రసాద్ సహాయ కార్యదర్శులుగా (షేక్ క్షావలి) శక్ష సల్కాపురం ,షేక్ షఫీ, రజనీకాంత్ రెడ్డి , బాబు, ఇంతి యాజ్, లతోపాటు మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు సమావేశంలో ఇమ్రాన్, జావేద్, అబ్దుల్లా , ముక్తార్ వెంకట్ శివ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సింగిల్ విండో ప్రెసిడెంట్ తలారి మస్తానప్ప ప్రమాణ స్వీకారం హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరులు





**గుంతకల్లు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):**ఇటీవల గుంతకల్లు సింగిల్ విండో ప్రెసిడెంట్ గా ఎన్నికైన టీడీపీ సీనియర్ నాయకుడు తలారి మస్తానప్ప గురువారం గుంతకల్లు పట్టణం నందు ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా అజంతా సర్కిల్ నుండి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి వారి సోదరులకు తలారి మస్తానప్ప గజమాల తో ఘనంగా స్వాగతం పలికారు.అక్కడి నుండి వేలాది మంది కూటమి నాయకులు మరియు కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి ఆంధ్రాబ్యాంక్ పక్కన వున్న సహకార బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన సభలో తలారి మస్తానప్ప సింగిల్ విండో ప్రెసిడెంట్ గా ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలనుండి కష్టపడుతూ వచ్చిన సీనియర్ నాయకుడు తలారి మస్తానప్ప కి ఈ పదవి రావడం ఎంతో సంతోషం అని కచ్చితంగా పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు కులమతాలకు అతీతంగా న్యాయం చేస్తామ ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. అనంతరం తలారి మాస్తానప్ప మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి వారి సోదరులకు హృదయపూర్వక ధన్యవాద ములు అని తెలుపుతూ బావోద్వేగానికి లోనయ్యారు. ఇవి బాధతో వచ్చిన కన్నీళ్లు కాదు ఆనంద భాష్పలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కమిటీ బి.ఎస్. కృష్ణారెడ్డి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కేసీ హరి, టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, టిడిపి పట్టణ అధ్యక్షులు ముక్కన్న గారి గుణశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు రామన్న చౌదరి, టిడిపి పట్టణ మైనార్టీ నాయకులు గుజిరి ఖాజా, బిజెపి జిల్లా నాయకులు కొలిమి రామాంజనేయులు, గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి ప్రాజెక్ట్ తల్లి వార్షికోత్సవం చివరి రోజు ఘనంగా







**వెల్దుర్తి ప్రాజెక్ట్ సిడిపిఓ లుక్ సార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధులు మహిళా శిశు సంక్షేమ శాఖ పి.డి విజయ మేడం గారు వెల్దుర్తి మండల టిడిపి నాయకులు ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ టీ బలరాం గౌడ్ వెంకటేశ్వర్ రెడ్డి అతిథులుగా పాల్గొన్నరు**

**ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు.07** వెల్దుర్తి మండలంలో మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి మేడం మాట్లాడుతూ. మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలు గురించి వివరిస్తూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ శాఖలో వివిధ పథకాల్లో మిషన్ వాశ్యాలి మిషన్ శక్తి ఎలా నమోదు చేయాలో మహిళకి వివరిస్తూ గ్రామంలో అంగన్వాడి తల్లులకు వివరించడం జరిగిందిలి టిడిపి నాయకులు ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాలతో పాటు అన్ని సేవలు వినయించుకోవాలని గర్భవతులకు బాలింతలకు తెలియజేసినాడు టిడిపి నాయకుడు టీ బలరాం గౌడ్ తల్లిలతో సీమంతాలు బిడ్డలకు అన్నప్రాసాలు కార్యక్రమం గురించి ప్రభుత్వం మంచి సదృశ్యం ప్రవేశపెట్టింది కాబట్టి ప్రతి తల్లిలు గర్భవతులు ఈ అవకాశాన్ని చదివిన చేసుకోవాలని తెలియజేసినారు అదేవిధంగా క్రిష్ణగిరి వెల్దుర్తి మండలాల గర్భవతులకు చంటి బిడ్డ తల్లులకు శ్రీమంతాలు అన్నప్రాసాలు జరిపారు సిడిపిఓ లుక్ సార్ తల్లులకు.గర్భవతులకు వారి అభిప్రాయాలు స్వీకరిస్తూ మాట్లాడించి జరిగింది తదుపరి( వెల్ బేబీ ) మంచి ఆరోగ్యవంతమైన బిడ్డలకు పూర్తిస్థాయిలో వెయ్యిరోజులు సంరక్షణ ప్రాధాన్యత కొనసాగించి తల్లులకు బెస్ట్ మదర్ గుర్తించి బహుమతులు ఇవ్వడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వెల్దుర్తి ప్రాజెక్టు సూపర్వైజర్స్ పద్మావతి సునీత శ్రీదేవి సుగుణమ్మ. బ్లాక్ కోఆర్డినేటర్ సుజాత మేడం. వెల్దుర్తి మండలం క్రిష్ణగిరి మండలం అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఎం ఎస్ కె ఏఎన్ఎం ఆశా వర్కర్స్ గర్భవతులు బాలింతలు మరియు మిగతా సిబ్బంది అందరూ పాల్గొన్నారు

## షేక్ షమీం భాను మరణానికి కారణమైన విఆర్ఓ మహమ్మద్ వలిని వీధుల నుంచి తొలగించాలి:

సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల సమితి వ్యవస్థాపకరాలు భారతి

**గుంతకల్లు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** షేక్ షమీం భాను మరణానికి కారణమైన విఆర్ఓ మహమ్మద్ వలిని ఉద్యోగం నుంచి తొలగించాలి సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల సమితి వ్యవస్థాపక రాలు తోక భారతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తోక భారతి మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోని సోఫియా స్ట్రీట్ లో నివసించే షేక్ పీర్ బాషా వారి కుమార్తె షేక్ షమీం భాను ను గుంతకల్లు తాహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వో గా పని చేస్తున్న మహమ్మద్ వలి ప్రేమ పేరుతో రెండవ పెళ్లి చేసుకొని ఆరు నెలల గర్భవతి ని చేయడం జరిగినది.ఆమె బంగారు,స్కూటర్ను తన అవసరాలకు తీసుకున్నాడు. తనను పెళ్లి చేసుకొని లీగల్ గా భర్తగా ఉండాల్సింది పోయి ఆమెను ఇబ్బంది పెట్టడం వలన ఆమె తీవ్రమైన మనస్థా పానికి గురై నిలదీసినందుకు అతను తీవ్రంగా వ్యతిరేకించ డంతో పాటు నీకు భర్తగా ఉండను నీ బిడ్డకు తండ్రిగా కూడా ఉండను నువ్వేం చేసుకుంటావో చేసుకోమని బెదిరించడంతో పూర్తి పేదరికంతో ఉన్న ఆమె భయపడి పోయి బుధవారం సాయంకాలము విష గులకలను సేవించడంతో గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి వారి తల్లిదండ్రులు తీసుకురావడంతో డాక్టర్లు సీరియస్ గా ఉన్నదని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగినది.దీనితో అంబులె న్సులో అనంతపురానికి బయలుదేరుతూ ఉండగానే మార్గమధ్యంలో ఆమెలో కదలిక లేకపోవడంతో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లడంతో డాక్టర్లు పరీక్షించి ఆమె మరణించిందని తెలపడం జరిగినది.అత్యంత అమానుషమైన ఈ సంఘటన లో తల్లితోపాటు గర్భంలో ఉన్న బిడ్డ కూడా మరణించ డం అత్యంత బాధాకరమైన సంఘటన దీనికి పూర్తిగా విఆర్ఓ మహమ్మద్ వలి కారకుడు కాబట్టి నేటి సమాజంలో ఇలాంటి చీడపురుగులు ఎక్కువగా ఉండటం చూస్తూనే ఉన్నాం ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకోకుండా ఉన్నతాధికారులు న్యాయస్థానాలు నేరస్తులపై కఠినంగా శిక్షిస్తే సమాజం బాగుపడుతుంది అని తెలియజేస్తూ సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల సమితి వ్యవస్థాపకులు తోక భారతి తీవ్రంగా మండిపడ్డారు.షమీంభాను కుటుంబానికి మద్దతు తెలుపుతూ, విఆర్ ఓ మహమ్మద్ వలి ని త్వరగా వీధుల నుండి బహిష్కరించ వలసిందిగా డిమాండ్ చేశారు.

## కుటుంబానికి నిత్యావసరాలు అందించిన బృందా చారిటబుల్ ట్రస్ట్



**గోపాలపురం/తాళ్లపూడి,ఆగస్టు 7, ప్రజాజ్యోతి న్యూస్** గోపాలపురం మండలం గోపవరం గ్రామ నివాసి సొంగ అంకాలయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బృందా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పెరాలసిస్ మరియు గుండె సంబంధిత అనారోగ్య పరిస్థితుల్లో ఉంటూ కుటుంబ పోషణ భారమైన పరిస్థితుల్లో బాధపడుతున్న కుటుంబానికిబృందాచారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని అన్నారు. ట్రస్ట్ ద్వారా సొంగ అంకాలయ్య కుటుంబానికి 4 వేల రూపాయల విలువైన బియ్యం, కిరాణా మరియు నిత్యావసర సరుకులు మరియు 1000/ రూపాయల నగదు అందజేయడం జరిగింద న్నారు. ప్రతీ అడుగు ప్రజా శ్రేయస్సు కొరకే మా బృంద చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని ఆ సభ్యులు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మా బృంద చారిటబుల్ ట్రస్ట్ లో సభ్య త్వం తీసుకుని సమాజ సేవ కోసం సహకరించ గలరని మరియు మరిన్ని సేవ కార్యక్రమాలు ప్రజలకు చేయడానికి ప్రతీ ఒక్కరూ తమ యొక్క సహాయ సహకా రాలు అందించగలరని కోరుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాలిపర్తి. శ్యాంబాబు చాపల. నాగరాజు,నారికిమెల్లి .ప్రవీణ్ కుమార్, పూలపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంబూషియా చేపలతో దోమల నిర్మూలనకు బాపట్లలో కమిషనర్ రఘునాథ రెడ్డి చర్యలు

**పురపాలక సంఘ 3వ వార్డులో మునిసిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో వ్యాధి నివారణ చర్యలు**



బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 3వ వార్డు, రాజీవ్ గాంధీ కాలనీలో జనావాసాల మధ్య నిల్వ ఉన్న నీటి కుంటల్లో దోమల వృద్ధి అధికంగా నమోదవుతుండటంతో, వాటి వలన ప్రబలే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాల నివారణకు చర్యలు చేపట్టారు. ఈ దృష్ట్యా బాపట్ల మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, ఆయా నీటి కుంటలలో దోమల లార్వాను తినే గుణం కలిగిన గుంబూషియా చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,గుంబూషియా చేపలు దోమల అండాలు మరియు లార్వాలను తిని వాటి ఉత్పత్తిని నియంత్రిస్తాయి. ఇవి పూర్తిగా సహజమైనవి మరియు హానికరమైన రసాయనాల అవసరం లేకుండా దోమల నివారణకు సహాయపడతాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ ఈ చర్యలను వేగవంతంగా చేపడుతోంది, అని వివరించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ విభాగానికి చెందిన ఇన్‌స్పెక్టర్లు సయ్యద్ నజీర్ మరియు సి.హెచ్. కరుణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, ప్రజల సహకారంతోనే ప్రజాస్వామ్యంలో ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుంది. ప్రతి ఇంటి పరిసరాల్లో శుభ్రత పాటించడంతో పాటు నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో చైతన్యం అవసరం, అని సూచించారు.పురపాలక సంఘం ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, వినియోగంలో లేని డబ్బాలు, బకెట్‌లు, డ్రమ్ములు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరింది. తద్వారా దోమల ప్రబలనను సమర్థవంతంగా అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు తెలిపారు.

## దాతల సాయం అభినందనీయం

: క్షేమమూర్తి

**ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతల సాయం అవసరం**

**పాఠశాలకు ఫర్నిచర్ బహూకరణ**



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ) న్యూస్,పోడూరు,ఆగస్టు- 7 :** పాఠశాలల అభివృద్ధికి దాతల సాయం ఎంతో అవసరమని అప్పిచెరువు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. క్షేమమూర్తి అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం అప్పిచెరువు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీ కోలాటి సుబ్బారావు వారి తండ్రి కోలాటి చినవెంకన్న జ్ఞాపకర్థం తన స్వగ్రామం అయిన అప్పిచెరువు ప్రాథమిక పాఠశాలకు సుమారు 10,000/- విలువగల టేక్ వుడ్ బెంచ్ మరియు కుర్చీ బహుకరించిరి. పోయిన నెలలో నిర్వహించిన మెగా పేరెంట్ డే లో ముఖ్య అతిధిగా వచ్చిన సందర్భంగా మేము చదివిన పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఇచ్చిన హామీ మేరకు ఈరోజు పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్ బహుకరించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.క్షేమమూర్తి తెలియచేసిరి. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబెర్ గోగులమండ లక్ష్మీదుర్గ, ఉపాధ్యాయులు యమ్. వి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకి తల్లి ముర్రుపాలే అమృతం

: సిడిపిఓ ఉమ

**పోడూరు సిడిపిఓ కార్యాలయంలో అవగాహన సదస్సు**

**గోడపత్రాల ప్రదర్శన, బహిరంగ ర్యాలీ**



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, ఆగస్టు - 7 :** బిడ్డకు తల్లి ముర్రుపాలే అమృతమని.. ఆ బిడ్డకు పాలు అందించిన తల్లి జన్మ ధన్యం అని ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.ఉమ అన్నారు. సిడిపిఓ కార్యాలయంలో గురువారం అంగన్వాడి కార్యకర్తలకు గర్భిణీ స్త్రీలు బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సిడిపిఓ ఉమ, ఏసీడీపీఓ పి. నాగరత్నం, సెక్టర్ సూపర్వైజర్లు తల్లి పాలు ముఖ్యంగా ముర్రుపాల విశిష్టతను వివరించారు. గర్భస్థ,బాలింత దశలలో తీసుకోవలసిన జాగ్రత్తలను సవివరంగా వివరించారు సూపర్వైజర్ జాగ్రత్తలను మోహన్ రాణి, ప్రాజెక్ట్ లీడర్ పీతల రాజమణి, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి కీ ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేటింగ్ యాక్ట్ మంజూరు చేయాలి

**గుంతకల్లు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి కీ ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేటింగ్ యాక్ట్ మంజూరు చేయాలని రూలర్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్ డి టి) లబ్ధిదారులతో కలిసి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ నుండి తాసిల్దార్ కార్యాలయం దాకా ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తాసిల్దార్ కి ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేటింగ్ యాక్ట్(ఎఫ్ సి ఆర్ ఏ)ను మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్ర బాబు మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం రూలర్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్ డి టి) ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేటింగ్ యాక్ట్ రద్దు చేసింది. ఆర్డిటి బ్యాంక్ అకౌంట్ సీజ్ చేసింది విదేశీ నిధులతో ఆర్డిటి 50 సంవత్సరాలుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 63 మండలాల్లో గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అనేక సేవలందిస్తున్న ఏకైక సంస్థ. ప్రజలకు 87 వేల ఇళ్ల నిర్మాణము నిర్మాణం చేసింది. కళ్యాణదుర్గం కనేకల్,బత్తలపల్లి లో హాస్పిటల్ నిర్మాణం చేసి ప్రతి ఏడాదికి దాదాపు లక్షల మందికి ఉచితంగా వైద్యం అందిస్తున్నది. 3500 గ్రామాల్లో 3000 మంది ఉద్యోగులతో సేవలందిస్తుంది. రైతులకు కోటి పండ్ల మొక్కల పంపిణీ మరియు దాదాపుగా లక్ష ఎకరాల వరకు డ్రిప్ స్పిన్కర్లను రైతులకు ఉచితంగా పంపిణీ మరియు బాలికలకు ఉచితంగా సైకిల్ పంపిణీ, వికలాంగులకు, మూడు పాఠశాలలను విద్యా, వైద్యం, సౌకర్యాలు కల్పించా రు. పేద కుటుంబాలకు గొర్రెలు,ఆవులు గేదలు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆర్ డి టి సెట్ ద్వారా ఇంటర్ వైద్య ఇంజనీరింగ్ ఫీజులను కార్పొరేట్ కాలేజీలకు చెల్లిస్తున్నది. యువతకు విదేశీ భాషలు నేర్చుకోవడం కోసం ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసింది. ఆర్డిటి క్రీడా విలేజ్ నిర్మించి అనేక మంది విద్యార్థులకు వివిధ క్రీడల శిక్షణ ఇచ్చి క్రీడా స్ఫూర్తిగా అనుగుణంగా తీర్చిదిద్దారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఇంటర్ కళాశాలలో డిగ్రీ కళాశాల,పాలిటెక్నిక్ కళాశాలలో యూనివర్సిటీ మెడికల్ కాలేజ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల వివిధ సాంఘిక సంక్షేమ హాస్టల్లో తరగతి గదులను నిర్మించి వాటిలో మౌలిక



సదుపాయా లు కల్పించడం జరిగింది. ఆర్డిటికీ నిధులు రాకుండా అడ్డుకున్న కేంద్ర ప్రభుత్వం. వెంటనే (ఎఫ్ సి ఆర్ ఏ) ఆర్డిటి సేవలను యధాతథంగా కొనసాగించాలని లేనిపక్షంలో ఆర్డిటి లబ్ధిదారులను మరియు అన్ని రకాల ప్రజలను ప్రజా సంఘాలను కలుపుకొని రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైటిసి రమేష్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు చంద్ర,డివైఎఫ్ఐ నాయకులు వంశీ,ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బర్లి పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన

**– పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి**

**రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం వద్ద ఉన్న హైవే పక్కన ఎఫ్.సి.ఐ గోదాముల ప్రాంగణంలో నల్ల బర్లి పొగాకు కొనుగోలు కేంద్రాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ,రైతులు నష్టాల్లోకూడా మునిగిపోకుండా ప్రభుత్వ సహకారంతో రేట్లు సరిగ్గా రావాలన్నదే మా లక్ష్యం. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో స్థానిక రైతులకు ప్రయోజనం చేకూరుతుంది,అని తెలిపారు. ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ, రైతుల కష్టానికి తగిన న్యాయం జరిగేలా, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని అధికారులను ఆదేశించాం. ఎఫ్సిఐ ద్వారా నేరుగా కొనుగోళ్లు జరగడం వల్ల మధ్యవర్తుల మోసాల నుంచి రైతులకు రక్షణ లభిస్తుంది, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు, స్థానిక టీడీపీ నాయకులు, రైతులు, మరియు వ్యవసాయ శాఖ అధికారులు భారీగా హాజరయ్యారు. రైతులు సానుకూలంగా స్పందిస్తూ తమకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని, తగిన ధరలు లభిస్తాయనే నమ్మకం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ



సందర్భంగా రైతులకు కొనుగోలు ప్రక్రియ, పాకింగ్, తూకాల వ్యవస్థపై అధికారులు అవగాహన కల్పించారు. కొనుగోళ్లు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడేలా ఏర్పాట్లు చేసినట్టు అధికారులు తెలియజేశారు.

# బిడ్డకు మొదటి టీకా తల్లి ముర్రుపాలే :

**ఎం.నవ్య జీవన్**

**తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా లంకలకోడేరు లో తల్లిపాలపై అవగాహన**

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్ , పోడూరు, ఆగస్టు- 7 :** బిడ్డకు మొదటి టీకా తల్లి ముర్రుపాలే అని లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం నవ్య జీవన్ అన్నారు. లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఐసిడిఎస్ మరియు వైద్య సిబ్బంది తో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.నవ్య జీవన్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి మహిళా తెలుసుకోవాలని స్పష్టం చేశారు. ఈ పాలలో కొలెస్ట్రామ్ అనే పదార్థం వల్ల వ్యాధినిరోధక శక్తిని కలగజేస్తుందని. ఎదుగుదలకు. అంటువ్యాధుల నుండి రక్షణ. బాల్యంలో ఊబకాయం డయాబెటిస్ నుండి రక్షణ. జ్ఞాపక శక్తి నీ కలుగు చేయుట. మొదలుగునవి తల్లిపాల ద్వారా పిల్లలకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి అన్నారు. అలాగే తల్లులకు పిల్లలతో అనుబంధం ఏర్పడుట. గర్భాశయం సాధారణ స్థితికి రావడానికి. రక్తస్రావం తగ్గుటకు. రొమ్ము క్యాన్సర్. అండాశయ క్యాన్సర్ నుండి రక్షణ పొందుట మొదలగు ప్రయోజనాలు బిడ్డకు పాలు పట్టుట వలన తల్లికి రక్షణ కలుగుతుందని తెలిపారు. ఐసిడిఎస్ సిడిపిఓ సి ఇందిరా మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఒక గంటలోపు పట్టించాలని. పోతపాలు పట్టరాదని. అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే పోషకాహారం గర్భవతులు. బాలింతలు విధిగా తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్. సి డి పి ఓ. సి. ఇందిర. గ్రామ పెద్దలు సత్యనారాయణ రాజు. నెక్కంటి



ఆదినారాయణ. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్ సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వరావు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధ. ఏ ఎన్ ఎం లు. ఎం ఎల్ హెచ్ పి లు. అంగన్వాడీ కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఒబిసి మోర్చా ఆధ్వర్యంలో చేనేతన్నలకు సత్కారం.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు 7.** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లా బిజెపి ఓబీసీమోర్చా అధ్యక్షులు శ్రీ గున్నేపల్లి పుల్లాజి గారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక వీవర్స్ కమ్యూనిటీ హాల్ లో చేనేతన్నలను సత్కారించారు. అనంతరం స్టాల్స్ సందర్శించి చేనేత వస్త్రాలు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ "చేనేత దినోత్సవం" కేవలం ఒక జ్ఞాపక దినం కాదు ఇది మన దేశ శ్రమజీవుల, బీసీ సోదరుల కళా ప్రతిభను గుర్తుకు తెచ్చే రోజు అన్నారు. 1905 బంగభంగ వ్యతిరేకతతో మొదలైన స్వదేశీ ఉద్యమం మహాత్మా గాంధీ ఖాదీ ఉద్యమం మొదలు కు దోహదం చేసిందన్నారు దేశంలో చేనేత వృత్తిలో 90% కి పైగా బీసీలు ఉన్నారు ఎంతోమంది చేనేతను జీవనంగా మార్చుకున్నారు చేనేత కళను దేశ గర్వంగా మోదీ ప్రభుత్వం మార్చిందన్నారు. చేనేత కొనండి చేనేత ధరించండి చేనేత గౌరవించండి అని బిజెపి పిలుపునిస్తున్నదన్నారు. చేనేత కళాకారులను కార్మికులను సత్కరిస్తూ చేనేతను కొనుగోళ్లు చేసే కార్యక్రమాలు భారతీయ జనతా ఒబిసి మోర్చా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నదని ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నామని ఇందులో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నాం అని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో వివర్స్ పట్టణ అధ్యక్షులు, రాష్ట్ర దేవాంగ అధ్యక్షులు వట్టం గణేష్ , వీవార్స్ పట్టణ కమిటీ మెంబెర్స్,బిజెపి పాలకొల్లు పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి పద్మారావు పోడూరు మండలం అధ్యక్షులు రమేష్ , పెనుగొండ మండలం అధ్యక్షులు దొడ్డిపట్ల నాగూర్ గ ఓబీసీమోర్చా జిల్లా



ఉపాధ్యక్షులు చెల్లబోయిన మురళి గవర పవన్ నాయుడు , మల్లవోలు సురేష్, చెరుకూరి శ్రీను, బొక్క నరసింహామూర్తి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని సెయింట్ పాల్ లూధరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు.

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** మాజీ మంత్రి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మండల కేంద్రమైన కిర్లంపూడి ఎస్సీ పేటలో ఉన్న సెయింట్ పాల్ లూధారన్ చర్చిలో గురువారం రాత్రి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. సంఘ కాపరి ఐ షాలెంరాజు,పలువురు సంఘ పెద్దలు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొని తమ అభిమాన నాయకుడు మాజీ మంత్రి, ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కన్నీటి ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ పెద్దలు మాట్లాడుతూ చుట్టుపక్కల ఏ నాయకుడు లేనివిధంగా మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆయన ఇంటికి ఎవరు వెళ్లినా ఎంతో ఆప్యాయంగా పలకరించడమే కాకుండా తనదైన శైలిలో మర్యాద ఇచ్చే వారిని అలాంటి నాయకుడు అనారోగ్యానికి కూడా కావడం తమను ఎంతగానో కలిసి వేసిందన్నారు. ఆయన ఆరోగ్యం సంపూర్ణ ఆరోగ్యంతో కిర్లంపూడి



చేరుకోవాలని చర్చి సంఘ సభ్యులందరూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ దేవుని దయ వలన ముద్రగడకు సంపూర్ణ ఆరోగ్యం కలుగ చేస్తారని ఆ ప్రభువు పేరిట నామమున ఊరి ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలు సంఘ పెద్దలు, అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పితాని వెంకట్ పరామర్శ

**మినిమించిలిపాడులో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పితాని వెంకట్**



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, ఆగస్టు - 7 :** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం మినిమించిలిపాడుకు చెందిన ముక్కే వెంకన్న (90) ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య రామలక్ష్మి ముగ్గురు కుమారులు నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆ కుటుంబ సభ్యులను గురువారం ఆచంట ఎమ్మెల్యే, మాజీమంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ పరామర్శించారు. ఆ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆయన వెంట టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు, టిడిపి గ్రామ గౌరవ అధ్యక్షుడు నెక్కంటి సత్యనారాయణ, టిడిపి గ్రామ అధ్యక్షుడు బొల్లా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఉండ్రు లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి ముక్కే ఏసుబాబు, కార్యదర్శి ముక్కే సత్యనారాయణ, నాయకులు ముక్కే నాగరాజు, ముక్కే రామకృష్ణ, కోలాటి వీరాస్వామి, కోరం పెద్దిరాజు, కోట రాంబాబు, కోరం వెంకటరమణ, కోట సుందర్రావు, వేమవరపు నందీశ్వరరావు, దేవళ్ల దుర్గాప్రసాద్, బోళ్ల సూర్యారావు, నెక్కంటి శీను, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలే బిడ్డ శ్రేయస్కరం శిశువు ఎదుగుదల కు తల్లి పాలు ఎంతో మేలు



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి మండలం తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం అని సిడిపివో పూర్ణిమ అన్నారు . మండలం లోని గెద్దనాపల్లి గ్రామంలో గల బీసీ కాలనీ రామాలయ వద్ద గల అంగన్వాడి కేంద్రంలో గురువారం చిల్లంగి సెక్టార్ సూపర్వైజర్ భూసమ్మ ఆధ్యర్యంలో తల్లి పాలు వారోత్సవాలు కార్యక్రమం చేపట్టారు. ముందుగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లిపాలు శిశువు. ఎదుగుదల కు ఎంతో మేలు అన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు మురుపాలు అందించాలని అప్పుడే శిశుమరణాలు తగుతాయి అన్నారు. తల్లి పాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్ స్థూల కాయం వంటి వ్యాధులు నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సాధన మహిళా పోలీస్ ఏఎన్ఎమ్ ఆశావర్కర్లు అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గయ్యమ్మను పరామర్శించిన వైసిపి నేత

**ముదునూరి మురళీరాజు**




**కాకినాడ ఆగస్టు 7 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ తల్లి జువ్వల జగ్గయ్యమ్మ ఇటీవల కాలుకు గాయం చెందడంతో ఆమెను పరామర్శించేందుకు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకుడు ముదునూరి మురళీకృష్ణం రాజు విచ్చేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం కోసం కాకినాడలోని సూర్య గ్లోబల్ హాస్పిటల్లో చేర్పించి, వైద్యులను సంప్రదించారు. అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు బొల్లు నాగేశ్వరరావు గారు, తదితర ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు.

## అధికారులు ప్రభుత్వ పధకాలను ప్రజలకు చేరువ చేసినప్పుడే వారి మనలను పొందుతారు




**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** టిడిపి మండల అధ్యక్షుడు వీరం రెడ్డి కాశీ బాబు కిర్లంపూడి మండలం అధికారులు తమ వృత్తిలో ప్రభుత్వ పధకాలను ప్రజలకు చేరువ చేసిన పుడే వారి మన్ననలను పొందుతారని టిడిపి మండల అధ్యక్షుడు భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడి కాశీబాబు అన్నారు. గురువారం గ్రామంలో గల గ్రామ సచివాలయంలో ఉద్యోగులకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా చేశారు ఐదు సంవత్సరాలు గ్రామపంచాయతీ సచివాలయంలో పని చేసి ఇతర మండలాలకు వెళ్లి న సెక్రెటరీ పాఠశాల ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది ఉద్యోగులను ఘనంగా సన్మానం చేశారు. సర్పంచ్ వార్డ్ మెంబర్లు అందరూ వారికి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలు అందించారు. దీంతో అధికారులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు

# ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడిని ఖండించిన వైసిపి బీసీ నేతలు

పూలే విగ్రహం వద్ద నిరసన ధర్నా బీసీ నేతల ఆగ్రహం



**బాపట్ల ఆగస్టు 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పులివెందులలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై టీడీపీ నేతలు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ బాపట్ల పట్టణంలోని చీలురోడ్డు సెంటర్లో పూలే విగ్రహం వద్ద వైసిపి బీసీ నేతలు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు గవిని శ్రీనివాసరావు యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ, బీసీల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కాలంలోనే మా బీసీ నేతపై దాడి జరగడం బాధాకరం అని అన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా జరిపిన చర్యగా భావిస్తున్నామని, సీఎం చంద్రబాబు ఈ విషయంలో బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం బాపట్ల వైసిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు, బీసీ సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య మాట్లాడుతూ, ప్రజలు అధికారంలో ఉన్న కూటమిపై అసంతృప్తిగా ఉన్నందుకే ఈ అప్రజాస్వామిక చర్యలు నిదర్శనమని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజల్లో మళ్లీ విశ్వాసాన్ని కోల్పోతుందనె భయంతో ఈ దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసుమల్ల వాసు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పీటా వేణుగోపాల్, బీసీ నాయకులు సాయిల మురళి, బత్తుల అనీల్, పిన్ని బోయిన ప్రసాద్ యాదవ్, తన్నీరు వెంకట్రావు, నర్రా వెంకట్రావు, పులి శ్రీను, జోగి రాజా, ఊరబండి గోపీనాథ్, నక్కల పవన్, పాలపర్తి గోపి, ఎహెూషువా, చీరాల రైతు సంఘం నాయకులు రమణారెడ్డి, వేటపాలెం మండల అధ్యక్షులు కొదూరి శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

# సామాజిక సురక్ష పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

బీమాయే ఆర్థిక ధీమా : దుర్గారావు

సామాజిక భద్రతా పథకాలు, సైబర్ నేరాల నియంత్రణ, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం



**ప్రజాజ్యోతి ( జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్** బీమాయే పేదలకు ఆర్థిక ధీమా అని పోదూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. పోదూరు మండలం పోదూరు ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో గురువారం అంగన్వాడి కార్యకర్తలకు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు కేంద్ర ప్రభుత్వంతో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం క్రింద సామాజిక భద్రతా పథకాలు, ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో పెను మార్పులు చోటుచేసుకున్నాయని స్పష్టం చేశారు. నగదు, రైతు లావాదేవీలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన , అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలపై అవగాహన కల్పించారు. నిరుపేదలు పీఎం ఆర్థిక భరోసా పథకాలు వినియోగించుకుని కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన బ్యాంకు మిత్ర పాయింట్ల సదుపాయాలు వినియోగించుకోవాలని సూచించారు. బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఎన్ ముని చరణ్ మాట్లాడుతూ సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. సైబర్ స్కామ్లు, ఫిషింగ్ మోసాలు, ఆన్లైన్ బ్యాంకింగ్ సురక్షా చర్యల గురించి వివరించారు. ప్రజలు తమ ఆర్థికపరమైన డేటాను ఎలా సురక్షితంగా ఉంచుకోవాలనే దిశగా సూచనలు అందించారు. మొబైల్ ఫోన్ కి వచ్చే ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని తద్వారా బ్యాంక్ ఖాతాలోని డబ్బు పోగొట్టుకోవద్దని, టెక్నాలజీ పరంగా ముందుకు వెళు తున్నప్పటికీ ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా మెలగడం ద్వారా అదుపు చేయడం సులభమే అన్నారు. అపరిచిత వ్యక్తులు మీకు ఫోన్ చేసి లేదా మెసేజ్లు పెట్టి మీరు బ్యాంకులోనూ అర్హుడవని, మీకు లాటరీ తగిలిందని, ఆన్లైన్ ఉద్యోగాలు ఉన్నాయని తదితర విషయాలపై ఆశ చూపి ప్రజలకు కొంత సొమ్ము వేసి వాళ్ళ నుంచి ఓటిపి అడిగి, లేదంటే యాప్ ఇన్స్టాల్ చేసుకోమంటారు. చేసుకున్న వెంటనే మన ఫోను ఆధీనంలోకి వెళ్లిపోయి మన ఖాతా నుండి సొమ్ము మొత్తం కొల్లగొడతారు. ఇది క్లిక్ చేయండి, అది క్లిక్ చేయండి అని మెసేజ్లు లేక ఫోన్ కాల్స్ వస్తాయి వాటిని నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ విషయాలను ప్రజలందరికీ తెలియజేయాలని కోరారు . సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ఆర్బిఐ మరియు పలువురు అధికారులు పలుసార్లు హెచ్చరించిన చదువుకున్న వారు కూడా మోసాలు బారిన పడుతున్నారు అన్నారు. పోడూరు పరిధిలోని ఇప్పటికే పలు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని ఎవరైనా కోరితే ఆయా గ్రామాల్లో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని బ్యాంక్ మేనేజ్ ప్రకటించారు. కార్యక్రమంలో సిడిపిఓ ఎం ఉమ,ఏసి డిపిఓ పి నాగరత్నం, అంగన్వాడీ సూపర్వైజర్లు కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు

# వాల్మీకి బోయల ఎస్టీ విషయంలో ఇండియా బ్లాక్ మద్దతు కోరిన ఏపీవీబీఎస్

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయలను జాబితాలో చేర్చడానికి సహకరించండి

రాజ్యాంగ ఉల్లంఘన జరిగిన అంశంపై పార్లమెంట్ లో గళం వినిపించాలి అని ఇండియా బ్లాక్ ఎంపి లను కోరిన ఏపీవీబీఎస్

వాల్మీకి బోయల పైన రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, కేంద్ర గిరిజన శాఖ కమిషన్ శాఖల యొక్క వైఖరి మార్చుకోవాలి

మోసపోయిన వాల్మీకి జాతికి న్యాయం చేయండి

ఎన్డీఏ ప్రభుత్వం వాల్మీకి బోయలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

– అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ, రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం (ఏపీవీబీఎస్).





**ప్రజా జ్యోతి పత్తికొండ** ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయలకు న్యాయం చేయాలని ఇండియా బ్లాక్ ఎంపి లను, వివిధ పార్టీల అధ్యక్షులను, ముఖ్య నాయకులను ఢిల్లీ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వివరించిన ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం (ఏపీవీబీఎస్) రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ. ఆంధ్రా రాష్ట్రంలో అత్యంత మోసపోయిన జాతి వాల్మీకి బోయ జాతి అని 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వ సమయంలో గవర్నర్ ప్రసంగం మరియు మద్దతుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సత్యపాల్ కమిటీ రిపోర్ట్ మరియు కారెం శివాజీ గారి “ఎపి ఎస్సీ, ఎస్టీ కమిషన్” నివేదికల ఆధారంగా తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగింది. ఆ తర్వాత వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 2023 లో వన్ మ్యాన్ కమీషన్, ఎస్టీ కమీషన్ రిపోర్ట్స్ తో ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపింది, ఆ తరువాత కేంద్రం కొన్ని కామెంట్స్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి రెండు సార్లు వెనక్కు పంపడంతో సమస్య అలానే ఉంది అని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి నాయుడు ఎంపీలకు వివరిస్తూ వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకి బోయలు షెడ్యూల్డ్ తెగగా గుర్తించడానికి కేంద్రం నిర్ణయించిన, కావాల్సిన సామాజిక లక్షణాలను, నిర్ణయించే ప్రమాణాలను పూర్తిగా సంతృప్తి పరుస్తారు అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కమిషన్లు చెబుతున్నాయి అని, రాష్ట్ర ప్రభుత్వం మద్దతు తెలిపినా కానీ కేంద్రంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఓఆర్జిఐ), గిరజన శాఖ కమిషన్(ఎన్సీఎస్టి) వారు ఏదో ఒక క్వెరీ పెట్టి ఈ ప్రక్రియను ఆపుతున్నారు అని, తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి వివరణ పంపాలి అని ఇప్పటికీ 10 ఏళ్ల కాల యాపన చేశారు అని, రాజ్యాంగ ఉల్లంఘన జరిగి మోసపోయిన వాల్మీకి బోయలకు తప్పకుండా న్యాయం చేయాలని ప్రస్తుతం కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నందుకు చొరవ తీసుకుని పార్లమెంట్ సాక్షిగా లోక్ సభ, రాజ్య సభ లో గళం వినిపించాలి అని నేషనల్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధ్యక్షులు శరద్ పవార్ గారిని, జాతీయ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కేంద్ర మంత్రి ముకుల్ వాస్నిక్ గారిని, మాణిక్యం ఠాగూర్ గారిని, కిషోరీ లాల్ శర్మ గారిని, మాజీ మంత్రి దీపా దశమున్షి గారిని, గుర్దీప్ సప్పల్ గారిని, ఇండియా బ్లాక్ ఫ్లోర్ లీడర్లను ఆర్జేడీ, టీఎంసీ, డీఎంకే తదితర పార్టీల నాయకులను పార్లిమెంట్ లో కలిసి సమస్య వివరించి, వినతి పత్రం అందజేయడం జరిగింది. రాజ్యాంగ ఉల్లంఘన, ప్రాథమిక హక్కులు కోల్పోయి మోసపోయిన వాల్మీకి బోయ జాతికి న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవీబీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు వాల్మీకి అర్జున్, అనంతపురం జిల్లా అధ్యక్షులు మాధవయ్య, ప్రధాన కార్యదర్శి తలారి ఆదినారాయణ, గౌరవ అధ్యక్షులు అంకె రామలింగమయ్య, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, ఆలూరు యువజన విభాగం అధ్యక్షుడు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం గ్రామంలో ఉద్యానవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**కాకినాడ ఆగస్ట్ 7 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన ఉద్యానవనాన్ని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామస్తుల ఆరోగ్యాభివృద్ధికి, వినోదానికి, పిల్లల ఆటలకు అనుకూలంగా ఉండేలా ఈ ఉద్యానవనాన్ని నిర్మించామని తెలిపారు. గ్రామాల్లో కూడా పర్యావరణ పరిరక్షణతో కూడిన జీవన వాతావరణం అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమికి చెందిన నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చేనేత సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది మంత్రులు సవిత, బాలవీరాంజనేయ స్వామి



**బాపట్ల ఆగస్టు 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చేనేతలకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని, వారి అభ్యున్నతికే టీడీపీ ప్రభుత్వ ప్రయత్నాలు సాగుతున్నాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం జాంద్రపేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ఆమె, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఆనాడు ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబు నాయకత్వంలో చేనేతలకు గౌరవమైన జీవితం కల్పించేందుకు అనేక పథకాలు అమలవుతున్నాయి,అన్నారు. ఉచిత విద్యుత్ ద్వారా ఏడాదికి 15 వేలు నుంచి 32 వేలు ఆదా, నేతన్న భరోసా కింద .25 వేల రూపాయలు వార్షికంగా ఇవ్వాలనే నిర్ణయం, చేనేత వస్త్రాలపై 5 పర్సెంట్ రీయింబర్స్‌మెంట్, త్రిఫ్ట్ నిధుల మంజూరు, 93 వేల మందికి పైగా వృద్ధ నేతన్నలకు. 4000 పెన్షన్ వంటి పథకాలు అమలవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎం. మాలకొండయ్య, ఉగ్ర నరసింహారెడ్డి, సాంబశివరావు, నరేంద్ర వర్మ, కలెక్టర్ వెంకట మురళి, ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, అధికారులు, పెద్ద ఎత్తున చేనేతలు పాల్గొన్నారు.

## జనసేన నేత మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబి) పరామర్శ



**అన్నవరం ఆగస్ట్ 7 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీ మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబి) గురువారం అన్నవరం గ్రామానికి చేరుకొని, ఇటీవల కన్నతండ్రిని కోల్పోయిన జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కొల్లాబత్తుల అరుణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, ఈ బాధను ధైర్యంగా ఎదుర్కోవాలని మానసికంగా అండగా నిలిచారు. ఈ సందర్భంగా మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబి) మాట్లాడుతూ,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక కుటుంబంలా ఉంటారు. ఏ ఒక్కరిదైనా దుఃఖ సమయంలో మేమంతా వారితో ఉంటాం. మన అనుబంధం కేవలం రాజకీయ పరిమితుల్లో కాదు, మనుషుల మధ్య అనుబంధంగా ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తుమ్మల సత్యేంద్ర, సుబాష్, కరణం సుబ్రహ్మణ్యం, నెల్లిపూడి బుజ్జి తదితరులు పాల్గొని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. స్థానిక జనసైనికులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిస్వార్థ సేవా భావానికి, పార్టీ శ్రేణుల మధ్య ఉన్న భద్రతాభావానికి నిదర్శనంగా నిలిచిందని పలువురు వ్యాఖ్యానించారు.

## సిపి.ఎం పార్టీ ఆధ్వర్యంలో హైడ్రో ప్రాజెక్టులురద్దు కోరుతూ ధర్నా.



**అనంతగిరి మండలం ఆగస్టు 7. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** గిరిజనుల జీవితాలను నాశనంచేసే ప్రాజెక్టుల వలన గిరిజన ప్రజానీకానికి ఎటువంటి లాభాలు ఉపయోగాలు లేవని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరిమండలం పరిధి వివిధ గిరిజన గ్రామాలలో నెల కొలపబోతున్న హైడ్రో ప్రాజెక్ట్ లుమాకొద్దు అంటూ గిరిజనులు అనంతగిరి మండలం సిపిఎం పార్టీ మండల నాయకులు కిల్లో మోసియా. దేవన్న. గంగరాజుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కార్యాలయం వద్ద గురువారం నాడు ధర్నా కార్యక్రమంచేపట్టారు. హైడ్రో ప్రాజెక్టులు వద్దు. గిరిజనుల ప్రాణాలే ముద్దు. ప్రాజెక్టులురద్దు. వద్దు అంటూ నినాదాలు చేశారు . సిపిఎం పార్టీ నాయకులుజడ్పిటిసి గంగరాజు. మోసియా మాట్లాడుతూ ఏర్పాటు చేయబోతున్న హైడ్రో ప్రాజెక్టులను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ప్రాజెక్టులు ఏర్పాటు వలన అపారమైన నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని గిరిజనులు ఆందోళన చెందుతున్ననేపథ్యంలో ప్రభుత్వం ఆలోచన విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఆందోళన తప్పదని హెచ్చరించారు వివిధ గ్రామాల గిరిజనులు పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com